Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 257 | బుధవారం | జూలై 29, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 02 | Issue No : 257 | Wednesday | 29 JULY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి



- ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమల్లో నిర్లక్ష్యాన్ని సహించను
- తాగునీటి సమస్య తలెత్తకూడదు
- ప్రతి పంటకు బీమా నమోదు చేయించే బాధ్యత కలెక్టర్లదే
- నిరంతరం మానిటరింగ్ చేసేలా ఎల్ నినో కంట్రోల్‌రూమ్
- ఎల్ నినోపై క్షేత్ర స్థాయి అంచనాలు... ప్రణాళికలు ఉండాలి
- ఏడాదికి సరిపడా పశు గ్రాసం అందుబాటులో ఉండేలా ప్రణాళికలు
- ఎల్ నినోపై ఆర్ఎస్కేల స్థాయిలో ఇంప్లిమెంటేషన్ కమిటీలు
- ఆగస్టు 3 నుంచి ఎల్ నినోపై అవగాహన కార్యక్రమాలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఎల్ నినో కష్టకాలంలో రైతులను ఆదుకోవాలని... వారికి సరైన సమాచారాన్ని సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఎల్ నినో ప్రభావం ఏ మేరకు ఉంటుంది... దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ వంటి అంశాలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో సరాసరి 35 నుంచి 40 శాత మేర లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న అధికారులు... జూన్ - నవంబర్ మధ్య 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 551 మి.మీ మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు.

అంచనాలకు మించి ఎల్‌నినో ప్రభావం ఉండబోతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం చూపిస్తోందని, ఎక్కువగా పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని అధికారులు చెప్పారు. 2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరిపై ప్రభావం చూపిస్తుందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలోనే వరి పంటకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. వంశధార నుంచి జలాలు అందుబాటులోకి వస్తే వాటిని సద్వినియోగం చేసుకుంటూ పంటలను కాపాడాలని సీఎం సూచించారు.

2 మిగతా..



## భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్
- లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా
- గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు
- లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ : భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు.

- మిగతా 2లో..

## హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

**ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది**

- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం
- హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు
- కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు
- ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

2 లో



న్యూఢిల్లీ : హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు.

కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట,బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు.హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.



మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే

## రాజీనామా చేయాలి

- మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా
- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న రోజా
- 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని ఆరోపణ
- లోకేశ్ రాజీనామా చేసేంత వరకు పోరాటం ఆగదని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో రోజా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తూ దీనిని 'దగా డీఎస్సీ'గా మార్చేసిందని ఆమె ఆరోపించారు.

- మిగతా 2లో..

## లక్ష్య సాధనపైనే యువత దృష్టి పెట్టాలి

**క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు**

- విద్యా వ్యవస్థలో లోకేష్ సంస్కరణలు ప్రశంసనీయం
- పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం జీవితానికి ముగింపు కాదు..ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు
- సూపర్ సిక్స్..సూపర్ సక్సెస్ అయ్యాయి
- మెగా డీఎస్సీపై వైసీపీది తప్పుడు ప్రచారం
- కుప్పంలో 2వ రోజు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నారా భువనేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం: విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ప్రతి ఒక్కరినీ మెప్పించాల్సిన అవసరం లేదని, లక్ష్య సాధనలో ముందుకు వెళ్లడంపైనే యువత దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బాగుంటే కుటుంబం సంతోషంగా ఉంటుందని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా రెండవరోజు పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

2 మిగతా..





## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా
- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

2 మిగతా..

రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్



## వాయుగుండం ఎఫెక్ట్

**తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఎపి, తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత తీవ్రంగా మారి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల పై తన ప్రభావం చూపుతోంది. భారత వాతావరణ శాఖ ఇచ్చిన తాజా సమాచారం మేరకు..

2 లో



## జార్ఖండ్‌లో లొంగిపోయిన 16మంది మావోయిస్టులు

రాంచీ : రూ.39 లక్షల రివార్డు కలిగిన ఆరుగురితో పాటు 16మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు జార్ఖండ్ పోలీసులు మంగళవారం తెలిపారు. వారిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారని అన్నారు.

2 లో

ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్

## అందేలా ఏర్పాట్లు

- రాష్ట్రంలో అమలుకు సన్నాహాలు
- 1000 మి మార్గుల ఏర్పాటుకు కేంద్రం సహకారం
- రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం ఉండేలా చర్యలు
- ఢిల్లీ పర్యటనలో పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చు. దీనిద్వారా ప్రజలకు నాణ్యమైన బియ్యం అందడంతో పాటు, బియ్యం అక్రమ రవాణా నిరోధానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.



దీనికి కేంద్ర పౌర సరఫరాల శాఖ సహకారం ఎంతో అవసరం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఢిల్లీలో కేంద్ర పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషితో పాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు.

2 పేజీలో..

## రూ.2000 కోట్ల విలువైన భూమిని జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తాం

**ఉప సభాపతి,అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘురామకృష్ణ రాజు**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గంలో దాదాపు రూ.2000 కోట్లు విలువ చేసే 174.43 ఎకరాల భూమిని బ్యాంకుల జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తామని ఉప సభాపతి మరియు అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘు రామకృష్ణ రాజు వెల్లడించారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ఆయన అధ్యక్షతన ఫిర్యాదుల కమిటీ సమావేశం జరిగింది. అనంతరం అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు మాట్లాడుతూ

2 పేజీలో..



# లక్ష్య సాధనపైనే యువత దృష్టి పెట్టాలి

**నిరంతర కృషితోనే విజయం :** కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడలను వీక్షించారు. అనంతరం క్విజ్ లో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.... యువత చేతిలోనే మన దేశ భవిష్యత్ ఉంది. ఇక్కడున్న విద్యార్థుల్లో దేశ భవిష్యత్ నాయకులు ఉన్నారు. ఎంతో మంది విద్యార్థులను కలుస్తూ వారి లక్ష్య సాధనకు నా వంతుగా ప్రేరణ కలిగిస్తున్నందుకు సంతోషంగా ఉంది. లక్ష్యంతో ముందుకెళ్తే టీచర్, ఇంజనీర్, డాక్టర్, బిజినెస్ మ్యాన్, పోలీస్, ఐఏఎస్ , ఐపీఎస్ ఏదైనా సాధించవచ్చు. దేశ రక్షణలో పోలీసుల సేవలు అమూల్యమైనవి. తెల్లవారుజామున లేవడం, పనిలో తల్లిదండ్రులకు సాయం చేయడం వంటివి విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలి. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేము. గురువులు మార్గదర్శకులు. వారిని గౌరవించాలి.కొన్నిసార్లు ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించినా అది క్రమశిక్షణ కోసమేనని విద్యార్థులు గ్రహించాలి. క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు. నేను చెన్నైలోని చర్చ్ పార్క్ ప్రెజెంటేషన్ కాన్వెంట్ లో చదివాను. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవరుచుకోవడం వల్లే ఎంచుకున్న రంగంలో విజయాలు సాధించాను. ప్రతి ఒక్కరినీ మెప్పించాల్సిన అవసరం లేదు. లక్ష్య సాధనలో ముందుకు వెళ్లడంపైనే దృష్టి పెట్టాలి. అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి. వివేకవంతమైన ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబం ఇబ్బందుల్లో ఉంటే తల్లిదండ్రులకు పిల్లలు అండగా నిలవాలని నారా భువనేశ్వరి సూచించారు.

**విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి :** నాకు ఎదురైన ఇబ్బందులనే అవకాశాలుగా మార్చుకుని ఎదిగాను. క్లాస్ రూం మొదలు వ్యాపారం వరకూ ఎక్కడైనా సరే...సందేహాలు వస్తే భయపడకుండా అడిగి తెలుసుకోవాలి. హెరిటేజ్ సంస్థ నిర్వహణలో నాకు వచ్చే సందేహాలను అడిగేందుకు వెనకాడను. తప్పు చేయడం సహజం. దాన్ని సరిదిద్దుకుని మరోసారి జరగకుండా చూసుకోవాలి. మంచి వ్యక్తులతో స్నేహం మన ఉన్నతికి దోహదపడుతుంది. పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకోవాలి. మొబైల్, ట్యాబ్ లను అవసరమైనంత వరకే ఉపయోగించాలి. నా మనుమడు దేవాన్ష్ పుస్తకాలు బాగా చదువతాడు. టీవీ, మొబైల్ కి దూరంగా ఉంటాడు. నిజాయితీగా ఉండాలి. తప్పు అనిపిస్తే ధైర్యంగా చెప్పగలగాలి. మాతృభూమికి సేవ చేయడం మన బాధ్యత. అలాగే సమాజానికి సేవ చేసేందుకు మనమంతా ముందుండాలి. వృద్ధులకు సాయం చేస్తూ అండగా నిలబడాలి. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందిస్తున్నాయి. విద్యార్థుల చదువుకు చేయూత అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...తల్లికి వందనం కింద రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రైవేటు నుంచి 1.06 లక్షలమంది విద్యార్థులు మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా బాలికలు విజ్ఞానం పెంపొందించుకోవడానికి టెక్నాలజీని వినియోగించుకోవాలి. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి. డ్రగ్స్ తో జీవితాలు నాశనమవుతాయి. ఈ వ్యసనం నుంచి బయటపడటం చాలా కష్టం. పరీక్షల్లో విఫలమవడం జీవితానికి ముగింపు కాదు. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు. అలాంటి చర్యలతో తల్లిదండ్రులు కుంగిపోతారు. యుక్త వయసులో ఆడపిల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను నా తల్లి ఎప్పుడూ చెప్పేవారు. జాతిపిత మహాత్మాగాంధీ, ప్రధాని నరేంద్రమోదీ వంటి వారి నుంచి స్ఫూర్తి పొందాలి. మహాత్మునిలా సమాజానికి సేవ చేసే గుణం అలవరుచుకోవాలి. విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నతస్థానాలకు చురుకోవాలని, మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానానికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.

**కుప్పం ప్రజలే మా కుటుంబం :** గుడుపల్లి మండలం, అగరం గ్రామంలో మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కుప్పం ప్రజలే మా కుటుంబం. ఇక్కడి ప్రజలు మాపై చూపిస్తున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేము. గత ప్రభుత్వంలో ప్రజలు ధైర్యంగా మాట్లాడిన పరిస్థితులు లేవు. టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టినా భయపడలేదు. పార్టీ జెండా వదల్లేదు. రాష్ట్రాన్ని బాగు చేయడం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయి. సుపరిపాలన అందిస్తారనే నమ్మకంతో ప్రజలు కూటమిని గెలిపించారు. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం సీఎం చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబానికి అండగా ఉండొచ్చు. పేదల కుటుంబాలను ఆదుకునేందుకే పీ4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం గొప్ప విషయమని నారా భువనేశ్వరి అన్నారు.

## రూ.2000 కోట్ల విలువైన భూమిని జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తాం

ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ పరిశ్రమ నెలకొల్పేందుకు 1981లో రాష్ట్ర ప్రభుత్వం 174.43 ఎకరాల భూమిని కేటాయించగా చేయగా ఆ సంస్థ దివాలా తీయడంతో ప్రస్తుతం ఆ భూమి జప్తునకు గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు.ఏపి రిఫ్రాక్టరీస్ సంస్థ భూములు మరియు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆర్-కార్డులు(రీహాబిలిటేషన్ కార్డులు) అంశాలపై అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన ఫిర్యాదుల కమిటీ సమావేశంలో సభ్యులందరితో కలిసి చర్చించామని పేర్కొన్నారు.దీనిపై ఆగస్టు మొదటి వారంలో ఉన్నతాధికారులు,బ్యాంకర్లతో మరోసారి ఫిర్యాదుల కమిటీ సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామనన్నారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు,కొణతాల రామకృష్ణ,గురజాల జగన్ మోహన్,విష్ణు కుమార్ రాజు తో కలిసి అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో మీడియా నిర్వహించారు.ఈమీడియా సమావేశంలో అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ దివాలా తీయడంతో జాతీయ రహదారి-16 కి ఆనుకుని ఉన్న విలువైన భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చిన భూమిని జప్తు చేసుకునేందుకు చేపడుతున్న ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నామన్నారు.అదే విధంగా స్టీల్ ప్లాంట్ కు భూమిలిచ్చిన వారి పునరావాసం కోసం ఇచ్చిన ఆర్-కార్డులకు సంబంధించి 1203 మందికి రెగ్యులరైజేషన్ పెండింగ్ లో ఉంచారని వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నామని శ్రీనివాసరావు చెప్పారు. ఇంకా ఈసమావేశంలో కమిటీ సభ్యులు మరియు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, గురజాల జగన్ మోహన్,విష్ణు కుమార్ రాజు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఏ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది.

**వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలు:** ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్స్‌ఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్ తో పాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం



వ్యాలీ నుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ జి.సాయి ప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ. ప్రవీణ్ రావు , స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

మొదటి పేజీ తరువాయి

దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు.ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సమీక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక్ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి

జీవో 420 జారీ చేసి అర్హత లేని దాదాపు 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని, పరీక్షల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని రోజా విమర్శించారు. డీఎస్సీ స్కామ్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేశ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకేశ్ దిగిపోయే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. రూ. 7 వేల కోట్ల బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని రోజా ధ్వజమెత్తారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం కేవలం తమ అనుకూల ప్రచార పత్రికలను కాపాడుకోవడంలో మునిగి తేలుతోందే తప్ప... మహిళల రక్షణను, నిరుద్యోగుల భవిష్యత్తును పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఫ్) ఎండీ అనీస్ జోసఫ్‌ని కలిసి రాష్ట్రంలో 1000 "మీమార్టు" ల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్సీఐ జాయింట్ సెక్రటరీ శిఖాని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రివర్యుల వద్ద మనోహర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాలను ప్రత్యేకంగా మంత్రివర్యుల ముందుంచారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందుతున్న నాణ్యమైన భోజనంపై సానుకూలత ఉందని, దీన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఓ జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రివర్యుల నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు మనోహర్ తెలిపారు. బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహదపడుతుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే, ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ అంశాలపై కేంద్ర మంత్రివర్యులతో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మనోహర్ వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు ఉన్నారు.

# కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించామని అధికారులు సీఎంకు వివరించడంతో... హై రిస్క్ మండలాల్లో బోరు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఆగస్ట్ 3 నుంచి అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. కంది, ఆముదం, మినుము పంటలను ఇప్పటికే కొందరు ప్రత్యామ్నాయ పంటలుగా వేస్తున్నారని చెప్పారు. ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఈ నెల 31వ తేదీ వరకు నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నామని... అయితే వరి పంటకు ఆగస్ట్ 15 వరకు సమయం ఉందని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 6.30 లక్షల హెక్టార్ల మేర పంటలను బీమాలో నమోదు చేశామని అధికారులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ... వేసిన ప్రతి పంటకు బీమా నమోదు చేయాల్సిందేనని... ఏ పంటకైనా బీమా నమోదు చేయకపోతే... దానికి కలెక్టర్లే బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అలాగే తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పశు గ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. 5 నెలలకు సరిపడా 286.30 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంచామని అధికారులు చెప్పారు. అయితే 5 నెలలకు సరిపడా పశుగ్రాసం సిద్ధం చేసుకుంటే సరిపోదని... ఎల్ నినో ప్రభావం ఏడాది పొడవునా కన్పించే సూచనలు ఉండడంతో ఏడాదికి అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**ఎల్ నినోపై ప్రతివారం నివేదికలు :** ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి. వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు ఎలా మానిటర్ చేశారో... అదే విధంగా ఎల్ నినో అంశాన్ని మానిటర్ చేయాలి. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి... వచ్చిన డేటాను విశ్లేషించాలి.. విశ్లేషించిన డేటా ఆధారంగా సూచనలివ్వాలి.. వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. ఏయే ల్యాండ్ పార్శిళ్లల్లోని పంటలకు ఇబ్బందులో గమనించాలి. అక్కడ బోర్లు ఏమైనా అందుబాటులో ఉన్నాయా..? అనే సమాచారంతో రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఉపయోగించుకోవాలి. అలాగే సదురు ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితిని కూడా తెలుసుకోవాలి. ఈ సమాచారానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ఆ ల్యాండ్ పార్శిళ్లకు చెందిన రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా అధికారులు కృషి చేయాలి. ఎల్ నినో ప్రభావం ఏ స్థాయిలో ఉండబోతోందనేది రైతులకు ముందుగానే చెప్పాలి. రైతులకు సరైన సమాచారం అందించగలిగితే... పెట్టుబడి వృధా కాదు"అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎల్ నినో ఉపద్రవాన్ని అధిగమించడం ఓ సవాల్ :** "ఇక పశు గ్రాసం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు. పశువులకు దాణా కొరత ఉండకూడదు. పాల ఉత్పత్తి ఎంత మాత్రమూ తగ్గడానికి వీల్లేదు. ఈ మేరకు వీబీజీ రామ్ జీ పథకాన్ని ఎల్ నినోలో పూర్తిగా వినియోగించుకోవాలి. అలాగే ఉద్యాన పంటలకు జీ రామ్ జీ నిధులను వాడుకోవచ్చు. ఎల్ నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం ఓ సవాల్ గా తీసుకుని పని చేయాలి. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాల సభ్యులను ఎల్ నినో అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. పరిస్థితులను అంచనా వేసేందుకు... రైతులకు సూచనలు చేసేందుకు.. అలాగే వాతావరణ పరిస్థితులను.. పంటలను అధ్యయనం చేసేందుకు వ్యవసాయ యూనివర్శిటీ విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలి. ఈ మేరకు ఆర్ఎస్కే సిబ్బందిని కన్వీనర్లుగా నియమించుకుని కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. మంత్రి మొదలుకుని అధికార యంత్రాంగం మొత్తం క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ ఉండాలి. ఎల్ నినో వంటి ఉత్పాతాలు సంభవించిన సందర్భాల్లో డెయిరీ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమలు చేసే విషయంలో శాఖల మధ్య సమన్వయం తప్పకూడదు. కూరగాయల ధరలు సహా నిత్యావసరాలు ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. మొబైల్ రైతు బజార్లను జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చేయాలి. వీటిని రైతులు లేదా డ్వాక్రా మహిళలకు అందించాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

## వాయుగుండం ఎఫెక్ట్

ఆగస్టు 3 వ తేదీ వరకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ వాయుగుండం బాగా బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది గంటకు సుమారు 3 కిలోమీటర్ల నెమ్మదిగా ఉండే వేగంతో ఉత్తర దిశగా ప్రయాణిస్తోంది. ప్రస్తుతం ఇది పశ్చిమ బెంగాల్-ఉత్తర ఒడిశా తీర ప్రాంతాలకు ఆనుకుని ఉన్న హల్దియా, బాలాసోర్ మధ్య కేంద్రీకృతమై ఉంది. కొద్ది గంటల్లో హల్దియా సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. దీని కారణంగా కోస్తా ప్రాంతాల్లోని ఓడరేవుల్లో మూడో నంబరు, ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలను కూడా జారీ చేశారు.

## జార్ఖండ్‌లో లొంగిపోయిన 16మంది మావోయిస్టులు

రూ.15 రివార్డు కలిగి ఉన్న నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) ప్రాంతీయ కమిటీ సభ్యుడు సంతోష్ మహతో అలియాస్ బసుదేవ్ దా అలియాస్ దిలీప్ కూడా వారిలో ఉన్నట్లు తెలిపారు. ఆయనపై వివిధ జిల్లాల్లోని వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో 128 కేసులు నమోదయ్యాయని అన్నారు. మార్చి1న మనోహర్‌పూర్, చోట్‌నగర్, ఝురియాకెలా సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో అటవీ ప్రాంతంలో జరిగిన ఐఇడి పేలుడులో సంతోష్ మహతోకి ప్రమేయం ఉందని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘటనలో కోబ్రా బెటాలియన్‌కు చెందిన ఒక జవాన్ గాయపడ్డారని అన్నారు.78 కేసుల్లో నిందితుడు, రూ. 10 లక్షల రివార్డు కలిగిఉన్న మరో సిపిఐ (మావోయిస్ట్) జోనల్ కమిటీ సభ్యుడు చందన్ లోహ్రా కూడా లొంగిపోయారని ఆ అధికారి పేర్కొన్నారు. రూ.5 లక్ష?ల చొప్పున రివార్డు కలిగిన సబ్ జోనల్ కమిటీ సభ్యులు అనిల్ తురి అలియాస్ ఉజ్వల్ , సుఖ్‌లాల్ బిర్జియాన్ అలియాస్ అకేలాలు, జోనల్ కమిటీ సభ్యుడు సంతోష్ మాంఝీ అలియాస్ జగబంధు కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారని అన్నారు. అలాగే రూ.2లక్ష?ల చొప్పున రివార్డు కలిగిన ఏరియా కమిటీ సభ్యులు సుదేష్ హోన్హాగా అలియాస్ సోనారామ్ హోన్హాగా, రిసివ్‌లు వారిలో ఉన్నారని అన్నారు. మావోయిస్టుల నుండి రెండు ఎకె-47 రైఫిల్స్ , ఆరు ఐఎన్ఎస్ఎఎస్‌లు, 1,562 కాట్రిడ్జ్లు, 38 మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండకూడదు



**అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి**
**తాగునీటి, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలి**
**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరే ట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్), ఐసీడీఎస్, జిల్లా పంచా యతీ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆయా పనుల వారీగా పురోగతిని సమీక్షించారు.జిల్లాలో తాగునీటి పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించిన కలెక్టర్, వర్షాభావ పరిస్థితుల వల్ల రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో వ్యవహరించాలని సూచించారు. కాలువల ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మోటార్లు, పంపులు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.

తాగునీటి సరఫరా విషయంలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.గత సమావే శంలో నిర్దేశించిన ఐహెచ్‌హెచ్‌ఎల్ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల (ఐహెచ్‌హెచ్‌ఎల్) పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి తదుపరి సమీక్ష సమావేశం నాటికి పూర్తి స్థాయిలో గ్రౌండ్ చేయాలని స్పష్టం చేశారు.

నిధుల కొరత కార ణంగా ఎక్కడా పనులు నిలిచిపోకుండా అవసరమైతే గ్రామపంచాయతీ నిధులను వినియోగించి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూ చించారు. కొత్తగా మంజూరైన వ్యక్తిగత గృహ మరుగుదొడ్లను కూడా ఆలస్యం లేకుండా ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.సీఎస్ఆర్, ఇతర అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టులను కూడా వేగవంతం చేసి, సంబంధిత సంస్థలతో నిరంతర సమ న్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం గా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశిం చారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ సోమ శేఖర్, ఈఈ నటరాజ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిపిఓ ఎం ధనలక్ష్మి, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆనంద్, డివిజన్లు, మండలాల ఇంజ నీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత బొమ్మల పరిశ్రమ అభివృద్ధికి కేంద్రం కీలక చర్యలు

**మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నకు పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ సమాధానం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దేశంలో భారత బొమ్మల (టాయ్స్) పరిశ్రమ అభివృద్ధి, దిగుమతుల నియంత్రణ, ఎగుమతుల ప్రోత్సాహం మరియు టాయ్ పాలసీ రూపకల్పన వంటి అంశాలపై మచిలీపట్నం లోక్‌సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. దీనికి కేంద్ర వాణిజ్య & పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద పార్లమెంట్‌లో సమాధానమిస్తూ, 2026 జూలై 4 నుండి 7 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన 17వ 'టాయ్ బిజ్ ఇంటర్నేషనల్ B2B ఎగ్జిబిషన్' ద్వారా భారత బొమ్మల పరిశ్రమకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రోత్సాహం లభించిందని తెలిపారు.

ఈ ప్రదర్శ నలో 400 భారతీయ టాయ్ బ్రాండ్లు, 40 దేశాల నుంచి 100 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు, సుమారు 30,000 మంది వ్యాపార సంద ర్శకులు పాల్గొన్నారు. తయారీదారులు, హోల్ సేలర్లు, రిటైలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఈ-కామర్స్ సంస్థల మధ్య వ్యాపార అవకాశాలు పెంపొం దేందుకు ఈ వేదిక ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ టాయ్స్ (NAPT) ద్వారా బహుముఖ అభివృద్ధి:ప్రస్తుతం దేశంలో ప్రత్యేక టాయ్ పాలసీ లేనప్పటికీ, భారత బొమ్మల పరిశ్రమ సమగ్ర అభివృద్ధి కోసం 14 మంత్రిత్వ శాఖల సమన్వయంతో 21 కార్యాచరణ అంశాలతో కూడిన నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ టాయ్స్ (NAPT) ను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

**కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన చర్యలు:**

కస్టమ్స్ సుంకం పెంపు: విదేశీ బొమ్మలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 20 శాతం నుండి ఏకంగా 70 శాతానికి పెంచడం.

**నాణ్యతా ప్రమాణాలు (QCO):**
నాణ్యత నియంత్రణ ఉత్తర్వుల అమలు మరియు BIS ప్రమాణాల ప్రకారం దేశీయ తయారీదారులకు 1,800కు పైగా లైసెన్సులు మంజూరు చేయడం.

**క్లస్టర్లు & స్టార్టప్‌లు:**
టాయ్ క్లస్టర్ల అభివృద్ధి మరియు 'స్టార్టప్ ఇండియా' కింద 700కు పైగా టాయ్ స్టార్టప్‌లకు గుర్తింపు ఇవ్వడం.

**ఎగుమతిదారులకు మద్దతు:**
RoDTEP పథకం ద్వారా 2,200కు పైగా ఎగుమతిదారులకు ఆర్థిక ప్రోత్సాహం అందించడం.

**గ్లోబల్ మార్కెట్ అవకాశాలు:**
యూఏఈ, ఆస్ట్రేలియా, ఈఎఫ్‌టీఏ (EFTA), యూకే తదితర దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా సుంకరహిత మార్కెట్ అవకాశాలు కల్పించడం.ఉత్పత్తి & ఎగుమతుల్లో చారిత్రాత్మక పురోగతి

**BIS నాణ్యతా ప్రమాణాలు:**
2019లో BIS ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న బొమ్మలు కేవలం 33% మాత్రమే ఉండగా, 2025 నాటికి ఈ సంఖ్య 95%కి పెరిగింది.

**దిగుమతులు తగ్గింపు:**
2018-19తో పోలిస్తే 2025-26 నాటికి బొమ్మల దిగుమతులు 37.5% తగ్గాయి.

**ఎగుమతుల్లో రికార్డు వృద్ధి:**
2018-19తో పోలిస్తే 2025-26 నాటికి ఎగుమతులు 89.1% పెరిగాయి.

**నికర ఎగుమతిదారుగా భారత్:**
ప్రస్తుతం భారతదేశం అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, నెదర్లాండ్స్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలకు బొమ్మలను ఎగుమతి చేస్తూ 'నెట్ ఎక్స్‌పోర్టర్' (నికర ఎగుమతిదారు) గా అవతరించింది.



# డీఎస్సీ అక్రమాలపై మంత్రి లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి

**బోండా ఉమా ఆశ పడుతున్నారు.. ఆ పదవ ఏదో ఆయనకే ఇవ్వండి: మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్**
**మచిలీపట్నంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం భారీ నిరసన ర్యాలీ**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

డీఎస్సీ నియామకాల్లో తీవ్ర స్థాయిలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, నీట్ (NEET) పరీక్షల వ్యవహారంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని) తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యవహారాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలపై బహిరంగ చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు."ఎలాగూ మంత్రి పదవి కోసం బోండా ఉమా ఆశగా ఎదురుచూస్తున్నారు. లోకేష్ రాజీనామా చేసి ఆ పదవిని ఉమాకి ఇస్తే సరిపోతుంది కదా!అని పేర్ని నాని తెలిపారు.

**హోరెత్తిన మచిలీపట్నం.. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం పోరుబాట**
డీఎస్సీ అక్రమాలు, విద్యాశాఖ వైఫల్యాలను నిరసిస్తూ కృష్ణాజిల్లా మచిలీపట్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నగర వీధుల్లో నిర్వహించిన ఈ ర్యాలీతో మచిలీపట్నం హోరెత్తింది.

**ప్రధాన డిమాండ్లు:డీఎస్సీ అక్రమాలపై విచారణ:** నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**నిరుద్యోగ భృతి:** ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలి.

**ఫీజు రీయింబర్స్‌మెంట్:** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.



# మర్యాదపూర్వకంగా విక్కుర్తి జయలక్ష్మి ని కలిసిన యాసం చిట్టిబాబు

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా నియమితులైన విక్కుర్తి శ్రీనివాసరావు నివాసానికి వెళ్ళి విక్కుర్తి జయలక్ష్మి అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కృష్ణా జిల్లా SC సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, అవనిగడ్డ టీడీపీ టోన్ ప్రెసిడెంట్ అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అడపా వెంకటేశ్వరరావు,అడపా చింటూ,లుక్కా పీచ్చాయ్య, గుగ్గిలం శ్యామ్ కుమార్,విశ్వనాధుని మురళి,లుక్కా శ్రీనివాసరావు,బడే సుబ్బారావు, తుంగల ఆంజనేయులు,తుంగల సుధా,రాజులపాటి తాండవ కృష్ణ, అన్నపరెడ్డి ఏసు,అవనిగడ్డ నాగమల్లేశ్వ రావు, అవనిగడ్డ రవి, హరి,దేగల రాఘవ, మొఘల్ మురాద్ బెగ్,ఖలీల్,బషీర్,గుడివాక పద్మయ్,ఆది శివాజీ,దాసి దేవదర్శనం తదితరులు పాల్గొన్నారు



# మచిలీపట్నంలో 'సిగరెట్ మఫియా' దోపిడీకి చెక్

**స్పందించిన జె.సి నవీన్.. కృతజ్ఞతలతో ఘన సత్కారం చేసిన బీసీ సంక్షేమ సంఘం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నంలో గత కొంతకాలంగా సాగుతున్న సిగరెట్ వ్యాపారుల అక్రమ దోపిడీకి అడ్డుకట్ట వేసిన కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ (జె.సి) నవీన్‌ను బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా నాయకులు మంగళవారం ఆయన చాంబర్‌లో ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... "గత ఆరు నెలలుగా పట్టణంలో సిగరెట్ వ్యాపారులు ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తూ ధూమపాన ప్రియులను, సామాన్యులను దారు



ణంగా దోచుకుంటున్నారు. ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నవీన్‌కు వినతి పత్రం అందజేశాం. ఆయన వెంటనే స్పందించి, త్వరితగతిన తనిఖీలు చేయించి దోపిడీని అరికట్టారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఆయన చొరవ అభినందనీయం" అని కొనియాడారు.

ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఏ సమస్యపైనా అధికారులకు ఫిర్యాదు చేస్తే తక్షణ పరిష్కారం లభిస్తుందనడానికి జె.సి నవీన్ గారి స్పందనే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు భోగిరెడ్డి సుభాని, బి. ప్రసాద్, బి. నాగరాజు, సి. నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీపై పేర్ని నాని విష ప్రచారం.. 16,347 మంది ఉపాధ్యాయుల ప్రతిభను అవమానించడమే

**తెలుగుదేశం పార్టీ నేతల తీవ్ర ఆగ్రహం**
**నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీకి మాట్లాడే నైతిక హక్కు లేదు**
**మాజీ మంత్రి వ్యాఖ్యలను సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలని డీఎస్సీ ఉపాధ్యాయులకు పిలుపు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మాజీ మంత్రి పేర్ని నాని డీఎస్సీ నియామకాలపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా భర్తీ చేసిన 16,347 డీఎస్సీ పోస్టులపై వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

**ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు:**
కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉద్యోగాలు పొందిన 16,347 మంది ఉపాధ్యాయుల ప్రతిభను, శ్రమను పేర్ని నాని అవమానిస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులంతా సోషల్ మీడియా వేదికగా తమ అనుభవాలతో తిప్పికొట్టాలి.

**వైసీపీకి మాట్లాడే అర్హత లేదు:**
గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా, జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన చరిత్ర వైసీపీది. ఉపాధ్యాయులను విద్యాబోధనకు కాకుండా బ్రాందీ షాపుల వద్ద కాపలా ఉంచిన ఘనత కూడా ఆ పార్టీదే!

**ఇళ్ల పట్టాల అక్రమాల నుంచి దృష్టి మళ్లింపు:**
మచిలీపట్నంలో ఎన్నికల ముందు జరిగిన దొంగ ఇళ్ల పట్టాల పంపిణీ వ్యవహారం హైకోర్టు పరిశీలనతో బయటపడింది. బదిలీపై వెళ్లిన ఎమ్మార్వో పేరుతో నకిలీ సంతకాలు చేసి, అర్ధరాత్రి వేళల్లో పేర్ని నాని కుమారుడు ఏ హోదాలో పట్టాలు పంపిణీ చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ అక్రమాల నుంచి దృష్టి మళ్లించేందుకే మంత్రి నారా లోకేష్‌పై, డీఎస్సీపై విష ప్రచారం చేస్తున్నారు.

**జీఓ 463 ఉల్లంఘన:**
అభ్యంతరాలు లేని భూములనే పంపిణీ చేయాలనే నిబంధనలను పక్కనపెట్టి, వివాదాస్పద భూములను కేటాయించి ప్రజలను తప్పుదోవ పట్టించారు.

**నైతిక హెచ్చరిక!**
"ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్న వైసీపీ నాటకాలను ప్రజలు ఇప్పటికే గుర్తించారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానకపోతే రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవు. రాబోయే నాలుగు తరాల పాటు వైసీపీకి రాజకీయ మనుగడ ఉండదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పంచపర్వాల కాశీ విశ్వనాథం, టౌన్ పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, 10వ డివిజన్ ఇన్‌చార్జి & అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఐ. దిలీప్, జనసేన నాయకులు మాది వాడ రాము, తలారి సోమశేఖర్, మరియు 35వ డివిజన్ అమీన్, బాజానీ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మెగా డీఎస్సీ కాదు..దగా డీఎస్సీ

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి కృష్ణాజిల్లా వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ల డిమాండ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్సార్ సీపీ విద్యార్థి, యువజన విభాగాల భారీ ర్యాలీ అర్హతలు లేకుండానే పోస్టులు: టెట్, డిగ్రీ అర్హతలు లేకున్నా కేవలం శాప్ (SAAP) సర్టిఫికెట్లతో ఉపాధ్యాయ ఉద్యోగాలు కట్టబెట్టారు.

**నైతిక బాధ్యత వహించాలి:** 3.5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నందుకు విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి.

**జీఓల మార్పుపై అనుమానాలు:** నిబంధ నలు మార్చి తమ పని ముగించాక పాత జీఓలను పునరుద్ధరించడం అక్రమాలకు స్పష్ట మైన నిదర్శనం.

**సంక్షేమ పథకాలు అమలు చేయాలి:**
విద్యాకానుక, ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన పథకాలను తక్షణమే పునరుద్ధరించాలి. మెగా డీఎస్సీ–2025 పేరుతో కూటమి ప్రభుత్వం చేపట్టిన టీచర్ల భర్తీలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని, వీటిపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని కృష్ణాజిల్లా వైఎస్సార్‌సీపీ ఇన్చార్జిలు డిమాండ్ చేశారు. డీఎస్సీ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు.మంగళవారం కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం, యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో ఉప్పాల రాము పాల్గొని మాట్లాడారు.శాప్ సర్టిఫికెట్లతో ఉపాధ్యాయ ఉద్యోగాల పంపిణీ డీఎస్సీ-2025లో మొత్తం 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేయగా, స్పోర్ట్స్ కోటా కింద 421 పోస్టులకు రాత పరీక్ష లేకుండా కేవలం క్రీడా ప్రతిభ, సర్టిఫికెట్ల ఆధారంగా ఎంపిక చేశారని విమర్శించారు. అందుకోసం మొత్తం నియమావళిని మార్చి ప్రత్యేకంగా జీఓలు జారీ చేశారన్నారు. కనీసం డిగ్రీ అర్హత గానీ, టెట్‌లో అర్హత గానీ లేకున్నా కేవలం శాప్ (SAAP) సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చేశారని, దేశంలో ఎక్కడా ఇలా జరగలేదని ఆరోపించారు. తమ పని ముగిశాక ఆ జీఓలను రద్దు చేస్తూ పాత నియమావళినే పునరుద్ధరిస్తూ మళ్లీ కొత్త జీఓలు జారీ చేయడం అంతులేని అక్రమాలకు స్పష్టమైన రుజువని పేర్కొన్నారు.సీబీఐ దర్యాప్తుకు ఎందుకు భయపడుతున్నారు?ఈ అక్రమా లపై వైఎస్సార్‌సీపీ స్పష్టమైన ఆధారాలు చూపించినా, ప్రభుత్వం ఎదురుదాడి చేస్తూ తమకు తామే క్లీన్ చిట్ ఇచ్చుకోవడం దారుణ మని వ్యాఖ్యానించారు. నిజంగా డీఎస్సీ-2025 లో ఎలాంటి అవకతవకలు జరగకపోతే సీబీఐ దర్యాప్తునకు ఎందుకు ఒప్పుకోవడంలేదని ప్రశ్నించారు. విచారణకు భయపడుతున్నారంటేనే అక్కడ తప్పు జరిగిందని అర్థమవుతోందన్నా రు. దాదాపు 3.5 లక్షల మంది నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధిం చిన వ్యవహారంలో ఒక్క అక్రమం జరిగినా అది మొత్తం విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.సంక్షేమ పథకా లను వెంటనే అమలు చేయాలిప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడాన్ని ఆపి, విద్యార్థులకు ఉచిత పుస్తకా లు, విద్యాకానుక, పూర్తిస్థాయి ఫీజు రీయిం బ ర్స్మెంట్, వసతి దీవెన వంటి సంక్షేమ



పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చి ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని స్పష్టం చేశా రు. ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని నాని, జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము, పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవాభక్తుని చక్రవర్తి, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ తనయుడు సింహాద్రి వికాస్ బాబు, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు, కృత్తివెన్ను జడ్పిటిసి మైల రత్నకుమారి జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## అమరావతి ఛాంపియన్‌షిప్-2026 క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా జీలుగుమిల్లి మండలం బర్రింకాలపాడు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడాస్ఫూర్తి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో అమరావతి ఛాంపియన్‌షిప్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి. రామకృష్ణ, విరాట్, పీడీ రమేష్, ఎంఈఓలు శ్రీనివాస్, బుచ్చయ్య, కోఆర్డినేటర్లు, కూటమి నాయకులు టీడీపీ సినియర్ నాయకులు ఉప్పటి వెంకట రావు బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, రూపా సత్యనారాయణ, శేఖమూడి సాయి, రాయి సుబ్బారావు, తొమ్మిదేళ్ల దుర్గాప్రసాద్, శొంఠి రామకృష్ణ, చిర్రి నాగరాజు, మద్దాల రమేష్, మంద పాటి సూర్య, చప్పిడి హరికృష్ణ, మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా కేంద్రంలో వైయస్సార్సీపి విద్యార్థి యువత ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఏలూరు జిల్లాలో కామవరపుకోట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు యూత్ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రాయింకల సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. డీఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాలను ఖండిస్తూ. ఫీజు రీయింబ ర్స్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ. నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని కోరుతూ నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యా లను నిరసిస్తూ..యువజనడవిద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీకి చింతలపూడి నియోజకవర్గం కంభం విజయరాజు చూచనల మేరకు, కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ నేతృత్వం లో కామవరపుకోట మండల యువజన విభాగం అధ్యక్షులు యర్ర రాజేష్ ఆధ్వర్యంలో కామవరపుకోట మండలం నుంచి ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి భీమిరెడ్డి వెంకన్నబాబు , కామవరపుకోట మండల స్సీ సెల్ అధ్యక్షులు సిరిశెట్టి సిద్దిరాజు , కామవరపుకోట మండల పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు జోడలా వెంకట్ , కామవరపుకోట పాతురు గ్రామ సోషల్ మీడియా ప్రశాంత్ పాల్గొనటం తదితరులు పాల్గొన్నారు. దీనిపైన దశలు వారీగా పోరాటాలు సాగిస్తామని చెప్పారు.

## రోడ్డు పాడైతే అందుకు బాధ్యులెవరు?

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.



ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో పాత ఆంధ్ర బ్యాంక్ సమీపంలో జిల్లా పరిషత్తులు నిధులతో నిర్మించిన రోడ్డుమీద కొద్దిపాటి వర్షం చినుకులు కూడా పోవడానికి వీలు లేకుండా ఉంది. చినుకు పడితే నీళ్లు పోయే దారి లేక నీళ్లు పూర్తిగా ఇంకిపోయే వరకు రోడ్డు మీదే దర్శనమిస్తున్నాయి. గతంలో ఇదే రోడ్డు నిర్మాణానికి గ్రామంలో అధికారులకు చాలా సమయం పట్టింది. అదే రోడ్డు వర్షం కురిసినప్పుడు నిల్వ ఉన్న నీళ్ల వల్ల మళ్లీ పాడై అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వసంతవాడ శివారు గ్రామం గోగుంటలో ఎక్కువ ఆక్వాకల్చర్ సాగు ఉన్నందువల్ల అతి భారీ లారీలు వాటికి సంబంధించిన ట్రాన్స్పోర్ట్ ఈ మార్గం ద్వారానే రాకపో కలు సాగిస్తుంటాయి. అటువంటి సమయంలో రోడ్డు బీటల వారి పాడైతే అందుకు బాధ్య లెవరు. గ్రామంలో ఉన్న సమస్యలు గుర్తించి త్వరితగతిన పరిష్కరించాల్సిన అధికారులు, ఆ దారిలో ఎన్నిసార్లు ప్రయాణం చేసిన సమస్య కనపడకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికా రులు మొద్దు నిద్ర విడి నీళ్లు పోయే విధంగా తగిన చర్యలు తీసుకుని రోడ్డుని పాడవకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన

### -క్రాప్ బీమాపై విస్తృత ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కృష్ణవరం గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు ఎల్ నినో ప్రభావం, వర్షపాతం మార్పులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల నిర్వహణ, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి భవాని, ఉద్యాన శాఖ అధికారి ప్రియాంక, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి ఎం. ఉష రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు వా. శివాజీ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, కృష్ణవరం గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదే సందర్భంగా పంట బీమా ప్రాధాన్యతను వివరించి, కృష్ణవరం ఏసీఎస్ ద్వారా యూనియన్ బ్యాంకు ఆగిరిపల్లి శాఖలో రుణాలు పొందిన ప్రతి రైతుకు పంట బీమా ప్రీమియం మినహాయించి వారి పంటలకు రక్షణ కల్పించాలని బ్యాంకు నిర్వాహకులకు సూచించారు. రైతులు పంట బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

### పట్టిసీమ కాలువ నుండి తాడిపూడి కాలువకు

# గొల్లగూడెం గేట్లు వద్ద నీరు విడుదల చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా




తాడిపూడి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని, గొల్లగూడెంలోని గోదావరి కుడి కాలువ గేట్లు వద్ద తాడిపూడి కాలువకు అనుసంధానంగా తూరలు ఏర్పాటు చేసి తాడిపూడికి పట్టిసీమ నీరు మళ్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గొల్లగూడెంలోని పోలవరం కుడి కాలువ గేట్లు వద్ద మంగళవారం రైతులు ధర్నా నిర్వహించారు. తాడిపూడి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలంటూ నినాదాలు చేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, తాడిపూడి ఎత్తిపోతలు ఆయకట్టు రైతులు పట్టిసీమ కాలువను, తాడిపూడి ఎత్తిపోతల కాలవను పరిశీలించారు. సాగునీటి సమస్యలను రైతులను అడిగి రైతు సంఘం నాయకులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, తాడిపూడి ఆయకట్టు రైతు మలకలపల్లి నాగ వెంకట శివప్రసాద్ మాటాడారు. తాడిపూడి ఆయకట్టు రైతుల సమస్యలను ఇరిగేషన్ అధికారులు,ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఉంగుటూరు మండలంలోని గొల్లగూడెం, కొత్తగూడెం, తిమ్మయ్య పాలెం, కంసాలి కుంట, ఏ.గోకవరం, ద్వారకాతిరుమల మండలంలోని తక్కెళ్ళపాడు, గుణ్ణంపల్లి, సత్తాల, సంద్రకుంట తదితర గ్రామాల పరిధిలో పదివేల ఎకరాలకు పైగా సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. పట్టిసీమ కాలువ నీరును తాడిపూడికి మళ్లించడం ద్వారా సమృద్ధిగా సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడంతో పంటలకు సాగునీరు అంబక తాడిపూడి ఆయకట్ట రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం,ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి తాడిపూడి ఆయకట్టు రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించే చర్య లు చేపట్టాలని, అందుకు పోలవరం కుడి కాలువ నుండి గొల్లగూడెం గేట్లు వద్ద తాడి పూడి అనుసంధానంగా తూరలు ఏర్పాటుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పను లు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దాసరి సతీష్, తాడిపూడి ఆయకట్టు రైతులు గంటా సురేష్ వేణుబాబు, గంటా ఆనంద్ కు మార్, బండి శ్రీనివాసరావు, విడియాల శ్రీనివాసరావు, దాసరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : పిడిఎస్‌యు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా




విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్. యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ పాదయాత్రలో మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని, జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటిదాకా రియంబర్స్మెంట్ పూర్తిస్థాయి విడుదల చేయలేదని, జీవో నెంబర్ 77 గురించి ఊసే ఎత్తటం లేదని వినోద్ అన్నారు. పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో అనుమతులు లేని పాఠశాలలు మరియు విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా అనేక పాఠశాల నడుస్తున్నప్పుడు కూడా వాటి మీద పూర్తి స్థాయిలో ఎక్కడా కూడా చర్యలు తీసుకోవడం లేదని నాని అన్నారు. కావున వెంటనే అనుమతులు లేని ప్రైవేటు పాఠశాల పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారుల డిమాండ్ చేశారు. పి.డి.ఎస్. యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు తల్లికి వందనం పేరుతో ఇస్తానని చెప్పి ఇప్పుడు 13000 రూపాయలు మాత్రమే అకౌంట్లో వేయడం జరుగుతుందని ఇది విద్యార్థులను మరియు తల్లిదండ్రులను మోసం చేయడమేనని రాజేష్ అన్నారు. అదేవిధంగా ఎటువంటి షరతులు లేకుండా తల్లికి వందనం పూర్తిస్థాయిలో ప్రతి విద్యార్థికి అందజేయాలని అధికారులను డిమాండ్ చేశారు. పి.డి. ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వినోద్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా దుబచర్లలో ఉన్నటువంటి డైట్ కాలేజ్ కాలేజీ జిల్లాల పునర్విభజనలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లిపోయిందని. కావున ఆ డైట్ కాలేజ్ ఏలూరు జిల్లాకు కేటాయించాలని వినోద్ అధికారులను కోరారు. అనంతరం కార్యాలయ ఏడి -1 అవధాని గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కే.గణేష్, ఎం.మహేష్ , వై. మణికంఠ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ఈదర జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో మంగళవారం పాఠశాల పూర్వ విద్యార్థులు బత్తుల సాంబిరెడ్డి, దొండపాటి ఎలీషా, వారి సహవిద్యార్థులు కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బత్తుల రాధికకు 3,333, నాగదేశి మానసాంజలికి 2,222, మగతాటి లహరి హిమబిందుకు 1,111 నగదు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేస్తూ ఉన్నత ఫలితాలు సాధించి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రధానోపాధ్యాయిని సంధిపాము శారద మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ పాఠశాల పట్ల చూపుతున్న అభిమానంతో విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నైతిక విలువలతోనే నాణ్యమైన ఉన్నత విద్య సాధ్యం

### ఆర్‌వీఆర్ ఎన్‌ఆర్‌ఐ యూనివర్సిటీలో ఎనిమిది రోజుల అధ్యాపక శిక్షణ ముగింపు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి సమీపంలోని డా. ఆర్‌వీఆర్ ఎన్‌ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో జూలై 21 నుంచి 28 వరకు నిర్వహించిన యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్-2 ఎనిమిది రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసిందని యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఆర్. వెంకట్రావు తెలిపారు. వైస్ ఛాన్సలర్ డా. కె.ఆర్.ఎస్. సాంబశివరావు మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా అధ్యాపకులకు నైతిక విలువలు, మానవీయ దృక్పథం, విలువల ఆధారిత విద్యపై సమగ్ర అవగాహన కలిగిందన్నారు. ప్రొ వైస్ ఛాన్సలర్ డా. సి. నాగభాస్కర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న అధ్యాపకులు శిక్షణను ఎంతో ప్రయోజనకరంగా అభివర్ణించారని తెలిపారు. రిసోర్స్ పర్సన్లు డా. షర్మిలా ఆస్థానా, రాజుల ఆస్థానా, ప్రొ. కె. శేషమహేశ్వరమ్మ, డా. శ్రీనివాస గుప్త విలువల ఆధారిత విద్యపై ప్రసంగించారు. ముగింపు కార్యక్రమంలో సి.ఈ.ఓ. ఎం. తేజ్ సాయి, ప్రొ వైస్ ఛాన్సలర్--1 డా. జి. సాంబశివరావు, రిజిస్ట్రార్ డా. బి. రాఘవరావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని యూ.హెచ్.వి. సెల్ సమన్వయకర్తలు ఆర్. విజయకృష్ణ, ఈ. శ్రీనివాస్, విద్యార్థి వాలంటీర్లు విజయవంతంగా నిర్వహించారు.


# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా మలేరియా అధికారి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభులే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ప్రసాద్ సూచించారు. మండలం కోయిదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించిన, జిల్లా మలేరియా అధికారి పీ ఏ స్ ప్రసాద్ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిపిస్తు. గ్రామలలో వాటర్ ట్యాంక్లను శుభ్రపరిచి, నిల్వ ఉన్న నీటిలో దోమలు పెరగకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని .అలాగే ప్రజలు జ్వరాలు వస్తే ఆలస్యం చెయ్యకుండా ఆరోగ్య సహాయకులను లేదా దగ్గర గా వున్నా ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించి చికిత్స తీసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం చేయవద్దుని తెలియజేసారు. ఇది వర్ష కాలం కాబట్టి దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వంటి



జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది కావున గ్రామాలలో పరిసరాల పరి శుభ్రత గురించి, వర్షపు నీటీ నిలవల్లో లార్వ ని గుర్తించి, దాని లో వున్న లార్వాన్ని బయట పరబోచి, మళ్ళీ నీరు నిలవలు లేకుండా చూడాలని ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి,పిహెచ్ఎన్, హెచ్ వి, సిబ్బంది పాల్గొన్నారు.

**వేలేరుపాడు లో ముమ్మరంగా పారిశుధ్య పనులు**

వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ వారు పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. రుద్రం కోట కట్కూరు గ్రామపంచాయతీలో మంగళవారం డ్రైనేజీలు మరమ్మతులు బ్లీచింగ్ పిచికారి చేయటం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు.


## అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొన్న ముద్దరబోయిన



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు గ్రామానికి చెందిన కూరాకుల బూసయ్య మనవరాలు చిరంజీవి కంచర్ల లాశ్రీత అన్నప్రాశన కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం బొర్రగూడెం గ్రామంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్‌ను, మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు,జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో మంగళవారం ఒక్కరోజు జిల్లా పర్యటనకు వచ్చిన ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్-స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్ ను, మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కైకలూరు ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఏపి వడ్డి కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి. సంధీఫ్ రెడ్డిలు పూలమొక్కలు, పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీపీ చేతుల మీదుగా రైతులకు ఎరువుల పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.**

మండల కేంద్రం రేఖపల్లి సొసైటి కార్యాలయంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి చేతుల మీదుగా రైతులకు మంగళవారం యూరియా పంపిణీ చేశారు. రైతులందరూ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రైతులకు సరిపడా ఎరువులు యూరియాతో పాటుగా డిఏపి, అవసరమైన ఎరువులు అన్ని అందుబాటులో ఉంచాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గొంది.చంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, నాయకులు కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్మూర్తి, గుండెపుడి లక్ష్మణరావు, వడ్లాది రమేష్, పులి బోజ్జి, సీరపు తాతబాబు, గొర్రె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

**ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి**



మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు, పోలీస్ రిక్రూట్మెంట్ ద్వారా 6000 పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వం దే నని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు.సోమవారం రాత్రి చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో జాతీయ తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో 2 వ బూత్ పరిధిలో టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, కూటమి ప్రభుత్వం గత రెండేళ్ళ కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ప్రజలు కూడా ఈ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల మంచి స్పందన కనిపించిందని మోరంపూడి పేర్కొన్నారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల సొమ్ము రూ.4000/లకు, దివ్యాంగుల పింఛన్ల సొమ్మును రూ.6000/లకు పెంచి ఠంచనుగా 1 వ తేదీ నే అందిస్తున్న ఘనత చంద్ర బాబు దని మోరంపూడి ప్రశంసించారు. ఇంకా తల్లికి వందనం, దీపం- 2, స్త్రీ శక్తి, ఆటో డ్రైవర్ల సేవలో, మత్యకారుల సేవ లో లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు, సిమెంట్ రోడ్ల నిర్మాణం,రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తోంది కూటమి ప్రభుత్వం అని మోరంపూడి వివరించారు.ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వర రావు, కందుల కృష్ణ, పరసా శ్రీను,నక్కా రాము, బొట్టు దుర్గారావు, గుడిమల్ల బ్రహ్మయ్య,దార్ల సురేష్ కుమార్, చేనుబోయిన వెంకటేశ్వర రావు, మిద్దె చెన్నారావు, నక్కా చెన్నారావు, విస్సంపల్లి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, ప్రజలు నుండి అర్జీలను స్వీకరణ

**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**



ఏలూరు, స్థానిక రెవెన్యూ అతిథిగృహంలో మంగళవారం ఒక్కరోజు జిల్లా పర్యటనకు వచ్చిన ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్–స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్ ను, వివిధ రాజకీయ పార్టీలు ప్రముఖులు, కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. తదనంతరం గోదావరీ సమావేశ మందిరంలో సమీక్షసమావేశం అనంతరం ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. శ్రీయుత చైర్మన్ తో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, ఏపి వడ్డి కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీఫ్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్–స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు గ్రామాలకు, ప్రతిగడపకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడవలసిన బాధ్యత అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను, ఇబ్బందులు ధైర్యంగా, నిర్భయంగా చెప్పుకోవచ్చునని అన్నారు. ప్రజలు సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి అర్జీని క్షుణంగా అధ్యయనం చేసి, అవసరం అయితే క్షేత్రస్థాయిలో అర్జీదాలను స్వయంగా కలుసుకుని నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. సమావేశంలో జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# రీ-సర్వే పనులను వేగవంతం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్.

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**



జిల్లాలో రీ–సర్వే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రీ–సర్వే పురోగతి, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, ఈ–కేవైసీ నమోదు, మ్యూటేషన్లు, సబ్‌డివిజన్ల పరిష్కారం తదితర అంశాలపై మంగళవారం కలెక్టరేట్లో గోదావరి భవన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్, ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, జిల్లా సర్వే శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రీ–సర్వే కార్యక్రమంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.తహసీల్దార్లు ప్రతిరోజూ సాయంత్రం తమ పరిధిలోని విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశాలు నిర్వహించి గ్రామాల వారీగా పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పూర్తయిన సర్వేలు, పెండింగ్ పనులు, వాటి కారణాలు, పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సమీక్ష జరిపి, సమస్యలు పేరుకుపోకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.రీ–సర్వే ప్రక్రియలో లైన్ ఆఫ్ కమాండ్‌ను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ లేదా ఇతర ఉన్నతాధికారులు నేరుగా కింది స్థాయి సిబ్బందితో మాట్లాడాల్సిన పరిస్థితి రాకుండా తహసీల్దార్లే పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తే లక్ష్యాల సాధన సులభతరం అవుతుందని పేర్కొన్నారు.ఆర్‌డీవోలు ప్రతి రెండు రోజులకు ఒకసారి తమ డివిజన్ పరిధిలో జరుగుతున్న రీ–సర్వే పనులను సమగ్రంగా సమీక్షించి, పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎక్కడైనా వెనుకబాటు ఉంటే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రీ–సర్వే కార్యక్రమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న కార్యక్రమమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఈ–కేవైసీ నమోదు, మ్యూటేషన్లు, సబ్‌డివిజన్లు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియలను ప్రత్యేక దృష్టితో పూర్తిచేయాలని ఆదేశించారు.
తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు ప్రతిరోజూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల వారీగా రీ–సర్వే పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. రోజువారీ సమీక్షల్లో పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా రీ–సర్వే ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో డిఆర్ఓ వి సుబ్బారావు, జిల్లా సర్వే శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ డివిజనల్ క్రీడల్లో కాజులూరు విద్యార్థుల ప్రతిభ

- కాజులూరు జెడ్పీ నుండి 14 మంది జిల్లా స్థాయికి ఎంపిక.
- పలువురు ప్రసంశలు అభినందనలు.

**ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న “అమరావతి ఛాంపియన్‌షిప్” క్రీడా పోటీలు డివిజనల్ స్థాయిలో ప్రారంభమయ్యాయి.ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాజులూరు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి బాలుర విభాగంలో నలుగురు, బాలికల విభాగంలో పది మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చాటుతూ జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు.ఈమేరకు విషయాన్ని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు.
రాష్ట్ర స్థాయి లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 3 శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రభుత్వం తీసుకున్న అభినందనీయ నిర్ణయమని అన్నారు. విద్యార్థులకు సమర్థవంతమైన శిక్షణ అందించి జిల్లా స్థాయికి ఎంపికయ్యేలా కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు బుద్దాల మణికంఠ, గరగ నాగమణి దేవి, కొండయ్య పాలెపు గౌతమి సుధలనుప్రధానో పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, స్టాఫ్ సెక్రటరీ హరినాథ్, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పెద్దరాజు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందిస్తూ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలోనూ ఉత్తమ విజయాలు సాధించి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## ఎల్‌నినోపై అప్రమత్తం అవ్వండి...

- ఎల్ నినోపై అప్రమత్తం అవ్వండి...
- పంటల బీమాతో రైతులకు ఆర్థిక భద్రత!”

**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**



మండలంలోని తాడిపూడి గ్రామంలో రైతులకు “ఎల్ నినో ప్రభావం – ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి యాజమాన్యం, పంటల బీమా” అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించార రుచిత మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో పంటలకు నష్టం సంభవించే అవకాశాల నేపథ్యంలో రైతులు తప్పనిసరిగా పంటల బీమా పథకంలో నమోదు చేసుకుని తమ పంటలకు ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని సూచించారు. వరి పంటకు ఎకరానికి రూ.570, మినుము పంటకు ఎకరానికి రూ.300, అరటి పంటకు ఎకరానికి రూ.3,000 ప్రీమియం చెల్లించాలని తెలిపారు.రుణం పొందిన రైతులు బ్యాంకులు లేదా సహకార సంఘాల ద్వారా, రుణం పొందని రైతులు సీఎస్సీ కేంద్రాలు లేదా పంటల బీమా పథకం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని వివరించారు. వరి పంటకు ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 15, 2026 చివరి తేదీ కాగా, మినుము మరియు అరటి పంటలకు జూలై 31, 2026 వరకు అవకాశం ఉందని, రైతులందరూ గడువు లోపు ప్రీమియం చెల్లించాలని కోరారు. తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల అపరాలు, చిరుధాన్యాల వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరి తమ పంటలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, తాడిపూడి సొసైటీ ప్రతినిధులు మరియు సిద్ద న రాధాకృష్ణ, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## తుమ్మగూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది



**ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి**

మండలంలోని తుమ్మ గూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి. బి శివ శంకర్ మాట్లాడుతూ రైతులకు ఎల్ నీనో ప్రభావం వలన పంటలపై వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని రైతులు ఆరుతడి పంటలపై అవగాహన పెంచుకోవాలని సూచించడం జరిగినది. తక్కువ నీటి వసతితో పప్పు ధాన్యాలు, కంది, మినుము, పెసర వేరుశనగ,జొన్న వంటి పంటలు సాగు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ పద్ధతి అయిన పి ఎం డి ఎస్ విధానంలో నవధాన్యాలు సాగు చేసే భూమిలో పంట ఎక్కువగా నీటి ఎద్దడికి తట్టుకుంటుందని తెలియజేయడం జరిగినది . డ్రిప్,స్ప్రింకర్ల పద్ధతులలో బిందు సేద్యం ద్వారా నీటిని ఆదా చేసుకుని పంటకు అవసరమాయే సమయ పాలనతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడమైనది. అతి ముఖ్యంగా ప్రతి ఒక్క సాగు చేసే రైతు ఈ పంటలో పైరును నమోదు చేసుకొని పి ఎం ఎఫ్ బి వైక్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ప్రత్తి పంటకు జూలై 31 తారీకు వరకు ఇన్సూరెన్స గడువు ఉందని వరి,మినుము పంటలకు ఆగస్టు 15వ తారీకు వరకు ప్రీమియం కట్టుటకు గడువు ఉందని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బొప్పాయి కి పెరిగిన గిరాకీ



**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

ఆరోగ్య,అనారోగ్య పీడితులకు మేలు చేసే ఏకైక పండు బొప్పాయి. బొప్పాయి పండు ఏ విటమిన్ తో పాటు, ఫైబర్, పీచు పదార్థం వంటి బలమైన ఆహారం ఉండటంతో బొప్పాయి పండుకు మంచి గిరాకీ ఏర్పడింది. డాక్టర్లు కూడా అన్ని రోగాల పీడితులు రోగాలను తగ్గించుకోవడానికి, రోగాలు లేని వారు ఆరోగ్యం పెంచుకోవడానికి బొప్పాయి పండు ఆహారంగా తీసుకోవాలని డాక్టర్లు సైతం సిఫార్సు చేయడంతో ఈ పండు కొనుగోలుకు అందరూ ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఈ బొప్పాయి పండుకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఒక్కో బొప్పాయి పండు పాలకొల్లు లాంటి చిన్న పట్టణంలో రూ.20 నుంచి రూ.50 వరకు విక్రయిస్తున్నారు. అదే భీమవరం లాంటి పట్టణంలో అయితే మరో 10 రూపాయలు అదనంగా తీసుకుంటారు. పాలకొల్లు పట్టణంలో బెల్లంకొండ శ్రీను అనే చిరు వ్యాపారి బొప్పాయి పండ్ల వ్యాపారం గురించి మాట్లాడుతూ తాను పెరవలి సొంత ఊరు అని నూజివీడు నుంచి బొప్పాయి పండ్లను పాలకొల్లు తీసుకొచ్చి విక్రయిస్తుంటానని తెలిపారు. ఒక్కో రోజుకు రూ. 500 నుంచి రూ. వెయ్యి రూపాయల వరకు గిరాకిని బట్టి సంపాదిస్తుంటానని తెలిపారు.

## జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో విజేత హెప్సిబా



**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం అరట్లకట్ట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని కడియం హెప్సిబా రాష్ట్ర అటవీశాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనిసీనియర్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతగా నిలిచింది. కాకినాడ సమీపంలో కోరంగి అభయారణ్యంలో జూలై 26న జరిగిన కార్యక్రమంలో ఉన్నతాధికారుల నుండి మెమెంటో ప్రశంసా పత్రము అందుకుంది.పశ్చిమ గోదావరి జిల్లా నుండి సెలెక్ట్ అయిన ఏకైక విద్యార్థిని అని ప్రధానోపాధ్యాయులు పి ఎన్ వి సత్యనా రాయణ తెలిపారు.కడియం హెప్సిబా ను ఎంఈఓ లు గుమ్మళ్ల వీరస్వామి, శర్మ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కే. సూర్యవాణి , కె. నారాయణ రావు సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### –ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను మంగళవారం కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆయన ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే విద్య, ఉద్యోగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గం నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అండర్–17, అండర్–23 విభాగాల్లో 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల ద్వారా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికవుతారని చెప్పారు. పాఠశాల క్రీడా మైదానాల అభివృద్ధికి కమిటీ ఏర్పాటుతో పాటు దాతలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎల్.నినో ప్రభావంతో చాలావరకు జిల్లాలో నీటికి సంబంధించి సమస్యలు ఉంటాయి..
- రాబోయే ఆగస్టు నెలలో త్రాగునీటి కోసం హెచ్.ఎల్.సి నుంచి కొంత నీళ్లు రావడానికి అవకాశాలు ఉన్నాయి..
- అనంతపురం జిల్లాలో కొత్తగా ఎట్టి పరిస్థితులోనూ వరి పంట సాగు చేయవద్దు రైతులకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విన్నపం
- కణేకల్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్..




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఈసారి వర్షాభావంతో ఎల్.నినో ప్రభావం వలన చాలావరకు జిల్లాలో నీటికి సంబంధించి సమస్యలు ఉంటాయని, కాబట్టి మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం కనేకల్ మండల కేంద్రం వద్దనున్న కనేకల్ చెరువును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు కనేకల్ చెరువును, హెచ్.ఎల్.సిలో త్రాగునీటి పరిస్థితి పరిశీలించడం జరిగిందన్నారు. మనకు రాబోయే ఆగస్టు నెలలో కొంతవరకు త్రాగునీటి కోసం కొంత నీళ్లు రావడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి రైతులకి అందరికీ కూడా విన్నపం ఏంటంటే.. ఈసారి వర్షాభావంతో ఎల్.నినో ప్రభావం వలన చాలావరకు జిల్లాలో నీటికి సంబంధించి సమస్యలు ఉంటాయని, కాబట్టి హెచ్ఎల్సి నుంచి వచ్చిన నీళ్లు కావచ్చు, అదే కాకుండా వర్షం నుంచి వచ్చిన నీళ్లు కావచ్చు ఇవన్నీ కూడా మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి ఇస్తామని తెలిపారు. రైతులు మైక్రో ఇరిగేషన్ ద్వారా పంట పండించాలని, ఎట్టి పరిస్థితులోనూ వరి అన్నది తగ్గించాలని కోరుతున్నామన్నారు.

ఎందుకంటే వరి లాంటి పంటల ద్వారా మనకు చాలా ఎక్కువ నీళ్లు వాడాల్సిన అవసరం వస్తుందని, ఒకవేళ వరి వేసుకున్న వాళ్ళ ఉన్నట్లయితే, దయచేసి ఆల్టర్నేట్ ప్రత్యామ్నాయంగా వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ (ఏడబ్ల్యూడీ టెక్నిక్) వాడాలని, దాంతో నీటి వాడకం యూసేజ్ చాలావరకు సుమారుగా ఒక 40-50 శాతం వరకు తగ్గించడానికి అవకాశాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించాలని కోరుతున్నామన్నారు. కొత్తగా ఎవరు కూడా దయచేసి వరి పంటలు అనంతపురం జిల్లాలో వేసుకోవద్దని కోరుతున్నామని తెలిపారు. హెచ్ఎల్సి పరిధిలో ఒకవేళ మనకు త్రాగునీటి కోసం ఎప్పటినుంచి అయితే నీటి కేటాయింపు వస్తాయో అప్పటినుంచీ ఖచ్చితంగా రెవెన్యూ, పోలీస్ అండ్ ఇరిగేషన్ సిబ్బందిలతో కలుపుకొని టాస్క్ ఫోర్స్ పెట్టడం జరుగుతుందన్నారు. ఎందుకంటే ఆ సమయంలో ఎట్టి పరిస్థితులో ఎవరు కూడా దయచేసి కొత్తగా మోటార్లు పెట్టుకొని కెనాల్స్ నుంచి నీళ్లు తీసుకెళ్లడానికి అవకాశాలు లేవన్నారు.?ఈ సంవత్సరం ఎల్.నినో ప్రభావం వలన వర్షంతో చాలా ఇబ్బందులు ఉన్న సమయంలో దయచేసి ప్రతి ఒక్క రైతు, ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని కోరుతున్నామని తెలిపారు. జిల్లాలో సత్యసాయి స్కీమ్, రకరకాల ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్స్, పిఏబీఆర్, అదేవిధంగా చిన్న చిన్న రిజర్వాయర్లు జిల్లాలో ఉన్నాయని, ఇవన్నీ నింపగలిగితేనే సుమారుగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో ఒక 800 గ్రామాలకి మనం నీళ్ళు ఇవ్వడానికి ఉంటుందన్నారు. కాబట్టి అత్యధిక ప్రాధాన్యతగా ఏవైనా నీరు వచ్చినా కూడా ఆ నీటిని 100 శాతం త్రాగునీరుగా వాడుకోవడానికే ప్రయత్నం చేస్తున్నామని, ఇందుకు అనంతపురం జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న తో ఎంపీ అంబికా భేటీ



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన రైల్వే సౌకర్యాల కల్పన, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రైల్వే సంబంధిత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ, రైళ్ల నిలుపుదలలు, కొత్త రైలు సర్వీసులు, సమయాల పునరుద్ధరణ, అండర్పాస్లు, ఫ్లైఓవర్లు, స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కల్లూరు, రాయలచెరువు ప్రాంతాల్లో పలు ఎక్స్ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. అలాగే ఉదయం వేళ బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, గుంతకల్లు నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి బెంగళూరుకు చేరుకుని, తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు బెంగళూరు నుంచి గుంతకల్లుకు వచ్చే విధంగా కొత్త ప్యాసింజర్నుంచి గుంతకల్లుకు వచ్చే విధంగా కొత్త ప్యాసింజర్ రైలును ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రత్యామ్నాయ రోజుల్లో మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్ప్రెస్ను ప్రతిరోజూ నడిపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ని కోరారు. రైలు సర్వీసుల విస్తరణ ఉ ఫ్రీక్వెన్సీ పెంపు ప్రస్తుతం ప్రత్యామ్నాయ రోజుల్లో నడుస్తున్న కొండవీడు ఎక్స్ప్రెస్ (17211/17212) ను ప్రతిరోజూ నడపాలని కోరారు. బెంగళూరు -- విజయవాడ మధ్య అనంతపురం మీదుగా కొత్త వందే భారత్ ఎక్స్ప్రెస్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర ఎక్స్ప్రెస్ (17607) ను కర్నూలు వరకు కాకుండా గుంతకల్లు వరకు పొడిగించాలని కోరారు. అనంతపురం రైల్వే స్టేషన్లో రాజధాని ఎక్స్ప్రెస్ (22691/22692) యశ్వంత్పూర్ - బీదర్ ఎక్స్ప్రెస్ (16571/16572) కు నిలుపుదల కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గుత్తి రైల్వే స్టేషన్లో కొంగు ఎక్స్ప్రెస్ (12647/12648) కు హాల్ట్ మంజూరు చేయాలని కోరారు. రాయదుర్గం స్టేషన్ నందు పలు రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని ప్రయాణికుల సౌకర్యార్థం కోవిడ్కు ముందు అమలులో ఉన్న విధంగానే గుంతకల్లు - తిరుపతి ప్యాసింజర్ (57403/57404) రైలును ఉదయం 7.00 గంటలకు గుంతకల్లు నుండి బయలుదేరేలా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బెంగళూరు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా ఉదయం సర్వీసు, తిరుగు ప్రయాణానికి మధ్యాహ్నం బెంగళూరు నుండి సౌకర్యవంతమైన రైలు ఏర్పాటు చేయాలని కోరారు. కల్లూరు స్టేషన్లో పలు రైళ్లకు నిలుపుదల కల్పించడం, హైస్కూల్ సమీపంలో రౌండ్ గేట్ ఏర్పాటు, వర్షాకాలంలో ఇబ్బందులు కలిగిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే రాయలచెరువు రైల్వే స్టేషన్లో కొత్త హాల్ట్ కోసం, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల ఎక్స్ప్రెస్, చెన్నైకు వెళ్ళు రైళ్లను, ధర్మవరం-మచిలీపట్నం ఎక్స్ప్రెస్, గుంతకల్లు - విశాఖ పట్నం రైళ్లతో పాటు మరికొన్ని రైళ్లకు నిలుపుదల (హాల్ట్) కల్పించాలని, రాయలచెరువు స్టేషన్లో గతంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరించడంతో పాటు మరిన్ని రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని, ప్రయాణికుల కోసం రెండు బెర్తుల రిజర్వేషన్ కోటాను తిరిగి కేటాయించాలని విజప్తి చేశారు. గార్లదిన్నె-పెనకచర్ల, బళ్లారి గేట్, కశాపురం రోడ్డు, గుంతకల్లు పరిసర ప్రాంతాల్లో అవసరమైన ఫ్లైఓవర్లు, రైల్వే అండర్ బ్రిడ్జిలు , రోడ్డు వసతుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బ్రిటిష్ కాలం నాటి గుంతకల్లు--కసాపురం పాత వంతెన స్థానంలో కొత్త, విశాలమైన వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం మీదుగా నడుస్తున్న వీజువీఖ రైలు (66559/66560)లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న 12 కోచ్లకు అదనంగా మరో నాలుగు కోచ్లు జోడించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతిని సానుకూలంగా స్వీకరించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు అధికారులతో సమీక్షిస్తామని తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల సమయంలోనే రైల్వే బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎంపీని ఆహ్వానించి, ప్రతి అంశాన్ని పరిశీలించి సాధ్యమైన మేరకు పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# మాతృ మరణంతో మాతృవందన ఆస్పత్రిపై చర్యలు

### -లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ సీజ్ -యాజమాన్యానికి షోకాజ్ నోటీసు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సదాశివనగర్‌లో ఉన్న మాతృవందన ఆస్పత్రిలో ప్రసూతి మహిళ మృతి చెందిన ఘటన నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్‌ను సీజ్ చేశారు. ఊటకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బీచగానిపల్లి గ్రామానికి చెందిన రమ్యశ్రీ (భర్త నాగేంద్ర) సోమవారం మాతృవందన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఫైరోజ్ బేగం, ఊటకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సురేష్, డెమో సుబ్రహ్మణ్యం కలిసి ఆస్పత్రిని తనిఖీ చేశారు. తనిఖీల్లో ఆస్పత్రి రికార్డులు, అనుమతి పత్రాలను పరిశీలించిన అధికారులు, లేబర్ రూమ్ నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్ థియేటర్‌తో కలిపి ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. దీంతో లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్‌ను తక్షణమే సీజ్ చేశారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఉన్నందున మొత్తం ఆస్పత్రిని సీజ్ చేయడం సాధ్యం కాలేదని అధికారులు తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసి, మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం రికార్డుల పరిశీలనలో ఫైర్ ఎన్‌ఓసీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ సర్టిఫికెట్, ల్యాబ్ సంబంధిత అనుమతుల గడువు ముగిసినట్లు గుర్తించి వెంటనే వాటిని పునరుద్ధరించుకోవాలని సూచించారు. అలాగే ఆస్పత్రిలో విధులు నిర్వహించే వైద్యులు తప్పనిసరిగా ఎంబీబీఎస్ అర్హత కలిగి ఉండాలని, శిక్షణ పొందిన సిబ్బందినే నియమించాలని, కొత్త సిబ్బందిని నియమించే సమయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. అధికారులు పూర్తి స్థాయిలో రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# అనంతపురంలో కదంతొక్కిన యువత విద్యార్థులు, వైసీపీ శ్రేణులు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్రంలో దగాపడ్డ డీఎస్సీ అభ్యర్థులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురంలో వైఎస్ఆర్సీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదురుగా ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీలో పాల్గొని వక్తలు ప్రసంగించారు.



వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజన, రమేష్ గౌడ్, ఖాజా, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరుతో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరుతో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ అక్రమాలపై తక్షణం సీబీఐ విచారణ చేయించాల్సిందేనని డిమాండ్ డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలన్న వైఎస్ఆర్సీపీ నేతలు డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్మెంట్పై గళం విప్పిన విద్యార్థులు, యువత ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి రెండేళ్లుగా ఎందుకివ్వలేదు? అంటూ సూటి ప్రశ్న ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటికి చెట్లు ప్రగతికి మెట్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూపురంలోని ఎన్టీఆర్ కాలనీలోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ--1) డాక్టర్ హెచ్. గంగప్ప మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెట్లుంటే క్షేమం లేకుంటే క్షామం అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. చెట్లను సంరక్షిస్తేనే పర్యావరణ సమతుల్యత ఏర్పడి, సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి రెండు చెట్లు -- ఊరికి ఒక వనం అనే లక్ష్యంతో ప్రతి విద్యార్థి, ప్రతి ఉపాధ్యాయుడు కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు, నాగమణి, రవీంద్ర, శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు, నెట్ సెంటర్ బసవరాజ్, సవిత తదితరులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు ప్రతిజ్ఞ చేశారు.



# పుట్లూరులో పోలం పిలుస్తోంది



ప్రజా భూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని పుట్లూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ఆర్.కాత్యాయని పంటల బీమా పథకం ప్రాముఖ్యత, అర్హత, నమోదు విధానం మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట బీమా రైతులకు అందించే ప్రయోజనాల గురించి వివరించారు. కేవీకే రెడ్డిపల్లి వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. బి. చందన ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేల తేమ సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, వాతావరణ ఆధారిత వ్యవసాయ యాజమాన్య పద్ధతులు మరియుహా పంటలో 19:19:19 నీటిలో కరిగే ఎరువును 1% ద్రావణంగా ఆకులపై పిచికారీ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం అధికారులు మొక్కజొన్న మరియు బత్తాయి తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంటల ఎదుగుదల, నేలలో తేమ పరిస్థితులు, చీడపీడలు మరియు వ్యాధుల ఉనికిని పరిశీలించారు. రైతుల సమస్యలను తెలుసుకుని పంట పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి కాత్యాయని , మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ ఓ), డా. బి. చందన, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త, కేవీకే రెడ్డిపల్లి, శ్రీ నాగిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ), మరియు శ్రీ రవితేజ (విహెచ్ఎ), రైతులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణ మన బాధ్యత

### -మొక్కల పెంపకం తోనే మనుగడ

### జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రకృతిని కాపాడుకోవడంతోపాటు సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంటుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మండల న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో వన్యప్రాణి, అటవీ చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఇష్టారాజ్యంగా చెట్లను నరికి వేయడం వల్ల భవిష్యత్తుకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే వాటిని నాశనం చేస్తే తీవ్ర దుష్పరిణామాలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వాతావరణాన్ని కలుషితం చేయకుండా కాపాడే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలను విచక్షణా రహితంగా నరకడం చట్టరీత్యాఘ నేరమన్నారు. అదే విధంగా ఆహారం, నీటి కోసం పలు వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తుంటాయని, వాటిని చంపకుండా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సంరక్షించాలన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తులను విచ్చలవిడిగా ఉపయోగించడం వల్ల కూడా అనర్థాలు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. తద్వారా వర్షపాతం తగ్గిపోయి మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతిని ప్రేమించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి వాటిని సంరక్షించుకోవడం బాధ్యతగా గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, ఉపాధ్యాయులు రామాంజనేయులు, సువర్చల తదితరులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలుశిక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ స్థానిక ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య మంగళవారం తీర్పు చెప్పారు. డాక్టర్ ఎం.మధుకర్ రెడ్డి టి.రంజిత్ కుమార్ అనే వ్యక్తితోనో రూ.5 లక్షలు అప్పు తీసుకున్నారు. ఇందుకోసం మధుకర్ రెడ్డి రంజిత్ కుమార్ కు 2024 జనవరి 1వ తేదీ చెక్కు ఇచ్చారు. ఆ చెక్కును రంజిత్ కుమార్ బ్యాంకులో వేయగా అది బౌన్స్ అయింది. దీంతో ఆయన డాక్టర్ మధుకర్ రెడ్డిపై న్యాయస్థానంలో తన న్యాయవాది జి.శ్రీనివాస్ రెడ్డి ద్వారా కేసు దాఖలు చేశారు. సంబంధిత కేసు విచారణకు రాగా పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు మధుకర్ రెడ్డికి ఆరు నెలల జైలు శిక్షతోపాటు రూ.5 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు. కాగా నిందితుడు మధుకర్ రెడ్డి న్యాయస్థానంలో సస్పెన్షన్ ఆఫ్ సెంటెన్స్ పిటిషన్ దాఖలు చేయగా న్యాయమూర్తి అనుమతించి విడుదల చేశారు.


# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన కూటమి ప్రభుత్వం

### -డీఎస్సీ పై సిబిఐ విచారణ జరిపించాలి

### -జిల్లా కేంద్రం ధర్నాలో వైకాపా నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యా వ్యవస్థలో సంస్కరణలను తీసుకువస్తామని గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని వైకాపా నేతలు విమర్శించారు. డీఎస్సీ-2025పై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వైకాపా ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించడంతోపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక రెడ్డి, మధుమతి రెడ్డి తదితర నేతలు పాల్గొని మాట్లాడారు. పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెబుతున్న కూటమి ప్రభుత్వం డిఎస్సీ నిర్వహణలో ఎన్నో అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. మెగా డీఎస్సీ--2025 అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అక్రమాలకు పాల్పడకపోతే సిబిఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. అదే విధంగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడాన్ని మానుకోవాలన్నారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక, పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం పులివెందులలో ఏమి అభివృద్ధి చేశారు: టీడీపీని నిలదీసిన వైకాపా

### పులివెందుల అభివృద్ధి వైఎస్ కుటుంబ చలువే: వైకాపా నేతలు

### హామీలు నెరవేర్చకుండా ఇంటింటి ప్రచారమా: వైకాపా ఫైర్



ప్రజాభూమి,పులివెందుల,

కూటమి ప్రభుత్వం పులివెందులలో ఏమి అభివృద్ధి చేసిందని ఇంటింటికి టీడీపీ నాయకులు ప్రచారానికి వెళుతున్నారని, అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తే ఏమి సమాధానం చెబుతారని వైకాపా నాయకులు ప్రశ్నించారు.మంగళవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో కొంగనపల్లె మురళి,గుడ్ల సంపత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి చెందిందంటే అది వైఎస్ కుటుంబం చలువే అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని, 50 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనారిటీలకు పెన్షన్ హామీ ఊసే లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఆగిపోవడంతో విద్యార్థులు ఫీజులు కట్టలేక మానసికంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.పులివెందులలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఉందన్నారు. 23వ వార్డులో టీడీపీ కొత్త నాయకుడు కిషోర్ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా హయాంలో 23వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న తన చిన్నాన్న కొండలరావు కరోనా సమయంలో వైఎస్ కుటుంబం సహాయం చేసిందని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, పులివెందులకు మెడికల్ కాలేజీ తెచ్చింది కూడా వైఎస్ జగన్ అని, కూటమి ప్రభుత్వం ఆ సీట్లను వెనక్కి పంపించిందని విమర్శించారు.ఇప్పటికైనా పులివెందులను అభివృద్ధి చేసి ప్రజల వద్దకు వెళ్లాలని హితవు పలికారు.

# డీఎస్సీ స్కామ్‌కు లోకేష్ బాధ్యత -: రాజీనామా చేయాలి

- కడప ర్యాలీలో వైకాపా విద్యార్థి విభాగం
- హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం: పోరెడ్డి జస్వంత్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వం విద్యార్థి, యువత తపై అవలంబిస్తున్న విధానాలు, డీఎస్సీ అక్రమాలను నిరసిస్తూ వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కడపలో భారీ నిరసన ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగా జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ స్కామ్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని,అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు రూ. 4000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలనులి వెంటనే చెల్లించాలని కోరారు. డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకొని యువత భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటుందని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని, చేతకాని ప్రభుత్వమే ఈ కూటమి ప్రభుత్వమని అన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర, అంకాల్ రెడ్డి, యోహాన్, హనీఫ్, సాయి భారత్ రెడ్డి, క్రికెట్ శ్రావణ్ రెడ్డి, ఉలిమెళ్ల లోకేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యంలి తదితరులు కడపకు తరలివెళ్లి పాల్గొన్నారు.

# క్వాలిటీ కంట్రోల్ ఎక్కడ?.. ఆర్ అండ్ బి అధికారులపై తీవ్ర విమర్శలు

### నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
వైయస్సార్ కడవ జిల్లా పోరుమామిళ్లలో జరుగుతున్న పోరుమామిళ్ల--రంగసముద్రం రహదారి నిర్మాణ పనులపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కాంక్రీట్ రోడ్డు నిర్మాణంలో సాంకేతిక నిబంధనల ప్రకారం క్యూరింగ్ చేయాల్సి ఉండగా, కొన్ని ప్రాంతాల్లో పైపైగా మాత్రమే నీరు చల్లి పనులు నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. అలాగే పోరుమామిళ్ల బస్టాండ్ సమీపంలోని డ్రైనేజీ నిర్మాణం కూడా నాసిరకంగా జరుగుతోందని, వర్షాకాలంలో కాలువలు కుంగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పన్నుల సొమ్ముతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వకుండా వ్యవహరిస్తే ప్రభుత్వ నిధులు వృథా కావడంతో పాటు ప్రజల భద్రత కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ పనులపై జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర సాంకేతిక విచారణకు ఆదేశాలు జారీ చేసి, స్వతంత్ర నాణ్యతా తనిఖీ నిర్వహించి, లోపాలు తేలితే బాధ్యులైన కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఫణి రావు, ఆఫీస్ సెక్రటరీ ప్రవీణ్ బాబు, ప్రెస్ సెక్రటరీ సాగర్ మాట్లాడుతూ ప్రజా ధనంతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరిగా ఉండాలని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# సిపిఐ ఏరియా విస్తృత కార్యవర్గం విజయవంతం చేద్దాం

### -సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పిలుపు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల విలేకరుల సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడితు బద్వేల్ పట్టణంలో ని జేవి భవనం నందు రేపు ఉదయం 10 గంటలకు సిపిఐ ఏరియా కార్యవర్గ సమావేశం జరుగును ఈ సమావేశం నకు ముఖ్య అతిది గా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, హాజరవుతున్నారు, బద్వేల్ నియోజకవర్గం లోని సమగ్ర అభివృద్ధి కొరకు, బ్రహ్మ సాగర్ పిల్ల కాలువలు పూర్తి చేయాలని, సగిలేరు డ్యాం గేట్లు పునరుద్ధరించాలని, నియోజకవర్గంలో దేవుడి మన్యం, ఇనాము, వంక, వాగు, రాస్తా, ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ ఏరియా కార్యవర్గ సమావేశంలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిపిగా సిద్ధమయ్యేందుకు ఈ కార్యవర్గ సమావేశం ఉపయోగపడతాయని వారు అన్నారు.

# గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ ఛైర్మన్

### - పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి

### - బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దాసరి భాను ప్రకాష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ రికార్డులు, పుస్తకాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, బీజేపీ నాయకులతో కలిసి త్వరలో నిర్వహించనున్న డీఎస్సీ, ఏపీ ట్రాన్స్కోతో పాటు వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచి స్థానిక నిరుద్యోగులు, ఉద్యోగార్థులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దాసరి భాను ప్రకాష్, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థులు, ఉద్యోగార్థులు, విశ్రాంత ఉద్యోగులు, జ్యేష్ఠ పౌరులు ఒక్కసారి రూ.100 సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యత్వం పొందితే జీవితాంతం గ్రంథాలయం నుంచి పుస్తకాలను ఉచితంగా ఇంటికి తీసుకెళ్లి చదివి తిరిగి అప్పగించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి. వనజకుమారి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు సునీల్ కుమార్, బీజేపీ జిల్లా ఐటీ విభాగం కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ సెంటర్ పరిశీలన..

### - త్వరలో ప్రజలకు అందుబాటులోకి

ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండల కేంద్రంలోని ఎగువపేట బస్టాండ్ సమీపంలో నిర్మించిన స్మార్ట్ కిచెన్ సెంటర్‌ను కడప పంచాయతీరాజ్ ఎస్ఈ మర్దన్న మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట, ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రాంతాల్లో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ సెంటర్ల పనులను సమీక్షించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా స్మార్ట్ కిచెన్ సెంటర్ల విస్తరణ వేగంగా కొనసాగుతోందని, తొలి దశలో ఏర్పాటు చేసిన కేంద్రాలు ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సిద్ధవటం కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పన చివరి దశకు చేరుకుందని, మరో పది రోజుల్లో పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ పరిశీలనలో పంచాయతీరాజ్ ఎస్‌సీ నాగరాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబైన షిరిడి సాయిబాబా ఆలయం

### అన్నిఏర్పాట్లు పూర్తి ఆలయ ఛైర్మన్



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలోని వెుుట్టవెుుదటి షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఛైర్మన్ శ్రీరామ సుబ్బయ్య, ఆలయ ప్రధాన అర్చకుడు మురళి స్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రత్యేక హారతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 101 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. గ్రామ సభలో చెక్కభజన కార్యక్రమం, తాళాల భజన కార్యక్రమం ఉంటుందన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరూ శిరిడి సాయిబాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# ఉచిత నోటు పుస్తకాల పంపిణీ




ప్రజా భూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరి యల్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు పోరుమామిళ్ల మండలంలోని 50 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు మరియు ఓ ఎల్ ఎఫ్ ప్రాథమిక పాఠశాల, హోలీ రోజరీ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 2780 మంది విద్యార్థులకు ఉచితంగా 12160 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాదరెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి కొంత చేయూతనివ్వాలనే సదుద్దేశంతో ఈ నోటు పుస్తకాల పంపిణీ చేపట్టామన్నారు. కావున విద్యార్థిని, విద్యార్థులు వాటిని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిభా పురస్కారానికి ఎంపికైన రచయిత బొల్లు రామ్మోహన్




ప్రజాభూమి పోరుమామిళ్ల '
జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న సి నారాయణ రెడ్డి జయంతి వేడుకలలో జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారం కు ఎంపికైన పోరుమామిళ్ల వాసి రచయిత బొల్లు రామ్మోహన్ ను మంగళవారం ఢిల్లీలోని ఆంధ్ర భవన్ లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపికైన రచయితను అభినందించి ఇంకా సమాజానికి విలువలతో కూడిన నైతిక విలువలను పెంపొందించే విధంగా రచనలు చేయాలని మీరు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నేడే శ్రీ శీతల గంగమ్మ 23వ జాతర మహోత్సవం

### - బుధ, గురువారాల్లో వైభవంగా ఉత్సవాలు

### - వేలాది మంది భక్తుల రాకకు విస్తృత ఏర్పాట్లు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవం బుధ, గురువారాల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో నిర్వహించే ఈ జాతరకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. గ్రామాల్లో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామ పెద్దలు తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే గ్రామదేవతగా శ్రీ శీతల గంగమ్మ అమ్మవారిని భక్తులు విశ్వసిస్తారు. జాతరలో భాగంగా బుధవారం అమ్మవారి మట్టి ప్రతిమను తయారు చేసి వేప పందిరిలో ప్రతిష్ఠించనున్నారు. అనంతరం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున అంబళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గురువారం భక్తుల దర్శనార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయగా, భక్తులు యాటలు, కోళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు. జాతర సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇల్లు బంధుమిత్రులతో కళకళలాడనుండగా, సాయంత్రం నిర్వహించే అమ్మవారి శోభాయాత్రలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని జాతర నిర్వాహకులు తెలిపారు. జాతీయ రహదారిపై జాతర నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాలు పోలీసుల పర్యవేక్షణలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల మధ్య కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. రాత్రి అమ్మవారి నిమజ్జనంతో జాతర మహోత్సవం ముగియనుంది.

# పీజీఆర్ఎస్ సేవలపై అభిప్రాయాలకు క్యూఆర్ కోడ్ వినియోగించండి

### - ప్రభుత్వ సేవల నాణ్యత మెరుగుదలకు ప్రజల ఫీడ్‌బ్యాక్ కీలకం : ఎంపీడీవో ఫణి రాజా కుమారి



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రభుత్వ శాఖలు అందిస్తున్న సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిద్ధవటం మండల అభివృద్ధి అధికారి యస్. ఫణి రాజా కుమారి కోరారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సమావేశాల్లో వినతిపత్రాలు సమర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేసి, అందిన సేవలపై తమ అభిప్రాయాలు, సూచనలు నమోదు చేయాలని ఆమె తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రభుత్వ సేవల పనితీరును సమీక్షించి అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టడం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా, మండల పీజీఆర్ఎస్ కేంద్రాలు, మండల కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, హెల్ప్‌లైన్ కేంద్రాలు, సహాయ డెస్కులు, ఫిర్యాదుల స్వీకరణ కౌంటర్లలో ఈ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ సేవలపై తమ అభిప్రాయాలను నేరుగా తెలియజేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

# గురు పౌర్ణమి సందర్భంగా షిర్డీ సాయిబాబా ఆలయంలో విశేష పూజలు

### భక్తిశ్రద్ధలతో గ్రామట్టత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహణ



ప్రజాభూమి, సిద్ధవటం: గురు పౌర్ణమి సందర్భంగా సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్.కె.ఆర్. నగర్‌లో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవమూర్తిని పూలతో సుందరంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఊంజల్ సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పసల్ బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి, సిద్ధవటం, జూలై 28: మండలంలోని మాచుపల్లి గ్రామంలో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదుచేసుకుని, ప్రధానమంత్రి పసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులు ఏపీ ఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా అందిస్తున్నామని, రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు పంట నమోదు తప్పనిసరి అని పేర్కొన్నారు. వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త సి. యాస్మిన్ ఎల్‌నినో ప్రభావం, బెట్ట పరిస్థితులను తట్టుకునే పంటల సాగు, మట్టి పరీక్షల ప్రాధాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి కె. రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు సకాలంలో సేవలు అందించాలని, పసల్ బీమా ప్రీమియాన్ని గడువులోగా చెల్లించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, వ్యవసాయ విస్తరణ అధికారి వై. ప్రభాకర్ రెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది శివప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# డీఎస్సీ మెగా స్కామ్‌పై సీబీఐ విచారణ జరిపించాలి

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి: ఆర్కే రోజా

ప్రజా భూమి ప్రతినిధి నగరి
తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ వద్ద డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, నగరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆర్కే రోజా విద్యార్థులు, నిరుద్యోగ యువతతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే రోజా మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డీఎస్సీ నియామక ప్రక్రియపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడిందని ఆరోపించారు. పారదర్శకంగా నిర్వహించాల్సిన మెగా డీఎస్సీని "దగా డీఎస్సీ"గా మార్చేశారని విమర్శించారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అదే ప్రమాణం ఆంధ్రప్రదేశ్‌లో కూడా వర్తించాలని అన్నారు. డీఎస్సీపై వచ్చిన ప్రతి ఆరోపణపై






సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి నిజాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీఈఆర్‌టీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసిన వ్యక్తికి అత్యున్నత ర్యాంకు రావడం, స్పోర్ట్స్ కోటా నియామకాలపై వచ్చిన ఆరోపణలు, మెరిట్ జాబితాల ప్రకటనలో పారదర్శకత లేకపోవడం, టీచర్ పోస్టుల భర్తీలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరగాల్సిందేనని అన్నారు. టీచర్ పోస్టుల కోసం బేరసారాలు జరిగాయనే వీడియోలు బయటకు వచ్చినా, ఫిర్యాదులు ఉన్నా, అసలు సూత్రధారులను ఎందుకు బయటకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పు చేయలేదనే నమ్మకం ఉంటే వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని సవాల్ విసిరారు. డీఎస్సీ అక్రమాలపై ప్రశ్నిస్తున్న నిరుద్యోగులను బెదిరించడం, క్రిమినల్ కేసుల హెచ్చరికలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. నిరుద్యోగ యువత గొంతును అణచివేయడం కాకుండా వారి అనుమానాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాల వల్ల బాధితులైన అభ్యర్థులు స్వయంగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. నిజం తమ వైపు ఉంటే సీబీఐ దర్యాప్తుకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపిస్తూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, విద్యార్థి సంక్షేమ పథకాల అమలులో వైఫల్యాలపై కూడా ప్రభుత్వాన్ని విమర్శించారు. డీఎస్సీ నియామకాలపై వచ్చిన ప్రతి ఆరోపణపై సమగ్ర సీబీఐ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని నినాదాలు చేశారు.

# రేణిగుంట పట్టణంలో అంగరంగ వైభవంగా తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి పరిధి రేణిగుంట.
తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా రేణిగుంటలో భారీ కేక్ కట్ -- అన్నదానంతో పండుగ వాతావరణం నెలకొంది. తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను రేణిగుంట పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను యువ నాయకులు సోము, ఎంజీ రెడ్డి , బుల్లెట్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి నాయకులు,కార్యకర్తలు అభిమానులుఒకరికొకరు ,శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు, పార్టీనాయకులు, యువకులు డాలర్ దివాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.వేడుకల్లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడంతో రేణిగుంట పట్టణంలో పండుగ వాతావరణం మధ్య. జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి, నాయకులు సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సి.ఐ.టి.యు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు
మున్సిపల్ పారుశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని,జులై 30న నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, గూడూరు పట్టణ పరిధిలో మంగళవారం వేకువ జామున 5 గంటలకు సి.వి.సి పార్క్,ముత్యాల పేట, కోర్ట్ సెంటర్, మాలవ్య నగర్, మున్సిపల్ కార్యాలయము,మస్టర్ పాయింట్ ల నందు మున్సిపల్ కార్మికులతో సమావేశాలు నిర్వహించి, మున్సిపల్ ఉద్యోగులు,కార్మికులు, పట్టణ ప్రజలకు నష్టదాయకమైన ప్రైవేటీకరణ వ్యతిరేకించండి, పట్టణ ప్రజల పైన యూజర్ చార్జీల పేరుతో భారాల మోపుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 975,673, జీవోలను తక్షణమే ఉపసంహరించాలని, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల మేరకు మున్సిపల్ కార్మికులు పర్మినెంట్ చేయాలని, సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని పలు డిమాండ్లపై ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఉద్యోగులు,కార్మికులతో పాటు పట్టణ ప్రజానీకం కూడా పెద్ద ఎత్తున పాల్గొని,ఈ నెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సి.ఐ.టి.యు కార్యదర్శి బి.వి. రమణయ్య,జిల్లా మున్సిపల్ సంఘ నాయకులు ధారా కోటేశ్వరరావు, గూడూరు మున్సిపల్ సంఘ అధ్యక్షులు మణెమ్మ, కార్యదర్శి భూలోక మురళి,మహేంద్ర,మున్సిపల్ కార్మికులు జి.మేరీ, గోవిందు, శ్రీనివాసులు, పి.గోపికృష్ణ,నిర్మలమ్మ, ఆనంద్,పెంచలమ్మ, రాజేష్,విజయ్ చరణ్, అరుణమ్మ, నాగమ్మ,శ్రీను మహేష్,మస్తాన్,దేవి, వెంకటేష్, చినచెంచయ్య,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా బిగ్ టీవీ లోగో ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలో బిగ్ టీవీ న్యూస్ ఛానల్ లోగోను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన బిగ్ టీవీ రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దామోదర్ ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. మీడియా రంగంలో బిగ్ టీవీ మరో ముందడుగు వేస్తూ ప్రజలకు వేగవంతమైన, విశ్వసనీయమైన వార్తలను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన తాజా వార్తలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, రాజకీయ పరిణామాలు లేదా ఇతర ముఖ్య సమాచారం ఏదైనా ఉంటే నేరుగా నన్ను సంప్రదించండి. మీ సమాచారాన్ని బిగ్ టీవీ ద్వారా ప్రజలకు చేరవేయడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తాననీ తెలియజేశారు.

# నూతన యూజిడి వ్యవస్థకు 188 కోట్లతో ప్రతిపాదనలు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి నగరాన్ని అన్ని విధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.





35ఏళ్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ స్థానంలో కొత్త డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు 188 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. స్టామ్ వాటర్ డ్రైన్ ను మెరుగు పరిచేందుకు 135 కోట్ల రూపాయల రుణం త్వరలో మంజూరు అవుతుందని ఆయన వెల్లడించారు. మంగళ వారం ఉదయం ఒకటవ డివిజన్ లోని సుబ్బారెడ్డి నగర్ లో 27లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం రెండవ డివిజన్ లోని పూలావాణిగుంట లో 80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్ ను ఎమ్మెల్యే ఆరణి ప్రారంభించారు. నగరంలో మౌలికసదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ పాతది కావడంతో అక్కడక్కడా లీకేజీలు ఎదురవుతున్నాయని ఆయన చెప్పారు. పాత డ్రైనేజీ స్థానంలో కొత్తది తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. నగర విస్తరణలో భాగంగా ఏర్పాటైన ప్రాంతాల్లో డ్రైనేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు నగర అభివృద్ధి పట్ల ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ ఈ శ్యాంసుందర్, ఈఈ తులసి కుమార్ , గోమతి, డీఈ రమణ, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పేడు తాసిల్దార్ పై ప్రజానీకం ప్రశంసలు.... పేదల పాలిట పెన్నిధి తాసిల్దార్ రాజశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
ఏర్పేడు మండలం వికృతమాల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 311లో ఉన్న 3 ఎకరాల ప్రభుత్వ లీజు పట్టా భూమి వివాదాన్ని నేరుగా పరిశీలించి, హక్కుదారుడికి భరోసా కల్పించిన ఏర్పేడు మండల తహసీల్దార్ చర్య అభినందనీయమని సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి. మురళి తెలిపారు.మంగళవారం తహసీల్దార్ స్వయంగా వివాదాస్పద భూమిని సందర్శించి, ఇరువర్గాల భూ పత్రాలను పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రభుత్వం కేటాయించిన భూమి మోరా సాంబయ్య పేరునే ఉందని స్పష్టం చేశారు. ఆ భూమిలో ఇతరులు అక్రమంగా ప్రవేశించడం, హక్కుదారుడి సాగుకు ఆటంకం కలిగించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ, సీపీఐ ఆధ్వర్యంలో



ఏర్పేడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు స్పందించి తహసీల్దార్ నేరుగా సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం సమస్య పరిష్కారానికి దోహదపడిందన్నారు.అనేక సంవత్సరాలుగా దళిత రైతు మోరా సాంబయ్య తన భూమిపై హక్కు వినియోగించుకునే విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మిట్టమీద కండ్రిగకు చెందిన రొయ్యల రోశయ్య కుమారులు రొయ్యల మోహన్, రొయ్యల ప్రసాద్లు సాంబయ్య భూమిలో అక్రమంగా ఇసుక తవ్వకం చేపట్టి విక్రయాలు నిర్వహిస్తూ, భూమిని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నించి ఆయన కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేకసార్లు పోలీసు కేసులు నమోదైనప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు.తహసీల్దార్ స్వయంగా భూమిని పరిశీలించి, రెవెన్యూ రికార్డుల ఆధారంగా హక్కుదారుడైన సాంబయ్యకు భరోసా ఇవ్వడం వల్ల సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైందన్నారు. ఇకపై సాంబయ్య భూమిలో ఎలాంటి అక్రమ జోక్యాలు జరగకుండా రెవెన్యూ, పోలీసు శాఖలు అప్రమత్తంగా వ్యవహరించి, దళిత రైతు హక్కులను పూర్తిస్థాయిలో పరిరక్షించాలని పి. మురళి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె. రాధాకృష్ణ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, సీపీఐ ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్, మండల సహాయ కార్యదర్శి, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బలరాం, బి.నాగభూషణం, జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య, తోన్నాటి రమేష్, ఏపీ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, నాయకులు మించిల శివ కుమార్, ఆర్ శ్రీనివాసులు, కె. రామమూర్తి, నాగరాజు, కృష్ణయ్య, జై భీమ్ నాయకులు పులి శ్రీకాంత్, బాధిత రైతు మోరా సాంబయ్య, బేశమ్మతో పాటు పెద్ద సంఖ్యలో దళితులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఎస్సీ నియామకాలలో అక్రమాలు జరగలేదు

## నవీన్ చంద్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గూడూరు నియోజకవర్గం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
నియోజకవర్గం శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆసనాపురం వెంకటేష్ సేచనలమేరకు డిఎస్సీ పైన ఎంతీఎజూ చేస్తున్న విషప్రచారని తిప్పి కొట్టిన గూడూరు అధ్యక్షులు నవీన్ చంద్ర యాదవ్ ... మీడియాతో మాట్లాడుతూ ....నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు... ఈరోజు డిఎస్సీ మీద చేస్తున్న కార్యక్రమం ఉద్దేశపూర్వకంగా చేసిన నిరసన.. డిఎస్సీ లో ఉద్యోగాలు సంపాదించిన వారికి రిమూవ్ చేయాలని వైసిపి టీచర్స్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి గారు హై కోర్టు లో పిల్ ఎందుకు వేశారో చెప్పాలి...
డీఎస్సీ -- ఉద్యోగ నోటిఫికేషన్ల
"విద్యతో నే వికాసం.. ఉద్యోగాలతోనే ఉపాధి"



అనే నినాధంతో ద్యాబ్దాలుగా దార్శనికుడి నాయకత్వంలో అడుగులు వేస్తుంది టీడీపీ పార్టీ. గత్ చరిత్ర ను పరిశీలిస్తే రాష్ట్రం లో నిరుద్యోగ యువత కు అత్యధికం గా ప్రభుత్వ ఉద్యోగాలు కలిపంచిన ఘనత టీడీపీకే దక్కుతుంది అన్నారు.మెగా డీఎస్సీల బ్రాండ్ -- తెలుగుదేశం ప్రభుత్వం అని ఆంధ్రప్రదేశ లో విద్యా విధానాలు బలోపేతం, నిరుద్యోగ నిర్మూలన అనగానే గుర్తొచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అని అన్నారు. శతాబ్దాల చరిత్రలో ఎన్నడు లేని విధంగా, కేవలం ఒకే పార్టీ హయంలో ఏకంగా 1,96,619 ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ అవ్వడం జరిగింది అని ఇది చరిత్రాత్మక రికార్డు అని అన్నారు. 1994 నుండి 2025 వరకు టీడీపీ హయంలో జరిగిన ఉపాధ్యాయ నియమకాలు ఒక రికార్డు అని. కేవలం రెగ్యులగర్ నియామకాలు ద్వారానే 1.52 లక్షల మంది యువతకు ఉపాధ్యాయులుగా మారే అవకాశం కలిపంచడమే కాకుండా, ప్రత్యేక కేటగిరీల కోసం లిమిటెడ్, స్పెషల్ డిఎస్సీ లను సైతం నిర్వహించింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. వైసిపి అధికారం లో ఉన్నప్పుడు ఒక్క డిఎస్సీ కానీ నిరుద్యోగ యువత కు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదు ఈరోజు ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తూ ఉంటే కావాలనే ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. టీచర్లను మద్యం షాపులు దగ్గర పెట్టిన ఘనమైన ఘనత వైసిపి కే దక్కుతుంది అన్నారు. సకాలంలో ఏ ఒక్క నెల జీతాలు ఇవ్వలేని ఎంతీఎజూ ఈరోజు డిఎస్సీ మీద మరియు టీచర్ల ప్రేమను నటించడం దెయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉంది అన్నారు . ఈ కార్యక్రమం టీఎన్ఎస్ఎఫ్ కార్యదరి పవన్ , జగదీష్ , హర్షవర్ధన్ , మురళి, రమేష్, ధనుష్, విశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

# హీరో సుమన్ చేతుల మీదుగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ సేవకులకు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతిలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రారంభం నుంచి ఇప్పటివరకు సేవలందించి అందుబాటులో ఉన్న సభ్యులకు ప్రముఖ సినీ నటుడు శ్రీ సుమన్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరినీ విశేషంగా ఆకట్టుకున్న అంశం ఏమిటంటే, మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు తపసి మురళి రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, ప్రెస్



క్లబ్ ఆవిర్భావ సమయంలో తన స్వహస్తాలతో వంట చేసి, కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజనం వడ్డించి వారి ఆకలి తీర్చిన తల్లిగారు శ్రీమతి వరలక్ష్మి ని ప్రత్యేకంగా సన్మానించడం. ఆమె సేవలను గుర్తించి సత్కరించడం సభలో హాజరైన వారందరికీ గర్వకారణంగా నిలిచింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, యోగా మాస్టర్ లీగల్ కౌన్సిలర్ శ్రీ గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వరలక్ష్మి అమ్మ సేవలకు కృతజ్ఞతగా సోమవారం వారిని సన్మానించి, వారి నుంచి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. హీరో సుమన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మన తిరుపతి ప్రెస్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యోగా శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికీ హీరో సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందచేసారు. సభ్యులందరూ మాట్లాడుతూ, అధ్యక్షులు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే హీరో సుమన్ అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు తపసి మురళి రెడ్డి , అధ్యక్షులు వెంకటేశ్వర్లుకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా నిర్వహించినందుకు ప్రశంసించారు. చివరగా హీరో సుమన్, అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# శ్రీ బాలనాగాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు
సత్యవేడు గౌరవ సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఈ రోజు శ్రీ బాలనాగాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొంది, సత్యవేడు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటన లో చెవిరెడ్డి కుటుంబం

## -విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు



ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి రూరల్
అమెరికా పర్యటన లో ఉన్న చెవిరెడ్డి కుటుంబానికి అక్కడి తెలుగు ఎన్.ఆర్.ఐ విమానాశ్రయంలో సోమ వారం ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి ఆత్మీయం గా ఆహ్వానించిన ప్రవాస భారతీయులు, చెవిరెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు చెవిరెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ జ్ఞాపికలను అందించారు. అమెరికాలోని పలు నగరాల్లో ప్రవాస భారతీయులతో చెవిరెడ్డి కుటుంబం మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

# భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పిడి లు, రవీంద్ర రావు, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్,



టిటిడి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్టు లకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి- గూడూరు, గూడూరు-రేణిగుంట, పాకాల - తిరుపతి, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట- రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రో, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికం డ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వడమాలపేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి. నరసింహులు,తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరు పేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భాస్కర్, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్--2026 నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఘనంగా ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్--2026 నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు మంగళవారంన తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథులుగా ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యే, నరసింహ యాదవ్ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, శ్రీధర్ వర్మ , మాజీ సాప్ బోర్డు సభ్యులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్‌షిప్--2026 క్రీడా పోటీలు గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తిరుపతి







జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో నిర్వహించిన పోటీలలో సుమారు 2,500 మంది క్రీడాకారులు, కోచ్‌లు, పీడీలు , పీఈటీలు మరియు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజనాన్ని మెడ్డే మీల్స్ ద్వారా ఏర్పాటు చేసి అందించడం జరిగింది. మొదటి రోజు (28.07.2026) యోగ, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ, చెస్ మరియు బాస్కెట్ బాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. 29.07.2026 న హాకీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్ మరియు బ్యాడ్మింటన్ క్రీడాంశాల పోటీలు రేపు 29.07.2026 ననిర్వహించబడనున్నాయి

పోటీలు నిర్వహించబడే వేదికలు:

1) తిరుపతి నియోజకవర్గం -- శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు ఎస్.వి. స్టేడియం, తిరుపతి. 2)చంద్రగిరి నియోజకవర్గం -- ఎన్‌ఆర్‌ఎన్ కేవీకే స్టేడియం మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, చంద్రగిరి.

3) గూడూరు నియోజకవర్గం -- ఏఏఎస్‌ఆర్ స్టేడియం, గూడూరు సబ్ సెంటర్, గూడూరు.

4) సూళ్లూరుపేట నియోజకవర్గం -- ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, సూళ్లూరుపేట.

5) వెంకటగిరి నియోజకవర్గం -- ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం, వెంకటగిరి.

6) శ్రీకాళహస్తి నియోజ కవర్గం -- ఎన్‌టీఆర్ కేవీకే మరియు జెడ్‌పీ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీకాళహస్తి.

7) సత్యవేడు నియోజకవర్గం -- ఎన్‌టీఆర్ కేవీకే స్టేడియం మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సత్యవేడు. ఆయా క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారుల వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎన్. శశిధర్ తెలిపారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించి మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి - మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీకి విశేష స్పందన లభించింది. వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పాల్గొనడంతో వీఆర్‌సీ సెంటర్ కిక్కిరిసిపోయింది. ఈ నిరసన ర్యాలీలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గారు, నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి గారితో కలిసి సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారు పాల్గొన్నారు. వీఆర్‌సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత పాల్గొని డీఎస్సీ పేపర్ లీక్‌పై సీబీఐ విచారణ జరిపించాలని, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతిని అమలు చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పూర్తిగా మోసం చేసిందని అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో



జరిగిన నియామకాలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రభుత్వం నిజంగా పారదర్శకంగా వ్యవహరించాలని భావిస్తే వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, విద్యా దీవెన, వసతి దీవెన నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు ?3 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని, 'తల్లికి వందనం' సహా విద్యార్థులు, యువతకు ఇచ్చిన పలు సంక్షేమ హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి తరపున పోరాటం కొనసాగిస్తుందని, ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో ఎస్టీ కాలనీ నందు ప్రజల నమ్మకం సంక్షేమ అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని ప్రారంభించి న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి ఎస్టీ కాలనీవాసులు పార్టీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై శాలవాలతో గురువారెడ్డిని సత్కరించి అపూర్వ స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయుకత్వంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో జరిగిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికి వెళ్లి తెలియపరిచే కార్యక్రమాన్ని ఈరోజు బండారుపల్లి ఎస్టి కాలనీ నందు గ్రామస్థాయి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధిని మీకు వివరించాలని లక్ష్యముతో వారు మమ్మల్ని మీ వద్దకు పంపడం జరిగింది ఆనాడు ప్రతిపక్షంలో భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ



కార్యక్రమం ద్వారా మీ వద్దకు రావడం జరిగింది కొన్ని ప్రాస్పటమైన హామీలను సూపర్ సిక్స్ పథకాలను హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని సూపర్ హిట్ చేసినటువంటి ఘనత నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని గురువారెడ్డి అన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీ వద్దకు వచ్చి ఓటు అడగడం కాదు ఈరోజు అధికారంలో ఉన్న మీ అందరిని పలకరించి మీకు ఏ విధంగా అభివృద్ధి సంక్షేమ అందుతుందో విషయాలు తెలుసుకుని ఇక ఏమన్నా కావాలా అన్న మీ ద్వారా తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని అమలు చేసే బాధ్యత ఈరోజు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయి నాయకులు మీద ఉందనే విషయాన్ని తెలియపరుస్తున్నామని అన్నారు ఈరోజు పెన్షన్ వృద్ధులు వితంతువులకు 4000 వికలాంగులు ఆరు వేలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10,000 మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు ఇచ్చి నెలకు 2,700 కోట్లు వంతెన 64 లక్షల మందికి 60 వేల కోట్లను ఈ రెండు సంవత్సరాల కాలంలో ఖర్చు పెట్టడం జరిగింది అదే విధంగా తల్లికి వందనం ఎంత మంది బిడ్డలు ఉన్న ప్రతి తల్లి ఖాతాలో ప్రతి బిడ్డకు 13000వంతున జమ చేస్తూ స్కూల్ అభివృద్ధికి ?2,000 జమ చేసే కార్యక్రమం పదివేల 120 కోట్లు 67 లక్షల మంది పిల్లలకు 42 లక్షల పైచిలుకు తల్లుల ఖాతాల్లో రెండుసార్లు జమ చేయడం జరిగింది అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతుల అకౌంట్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 20వేల వంతున 46 లక్షల పైచిలుక రైతులకు అకౌంట్లో జమ చేయడం జరిగింది. దీపం పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. 2670 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది ఉచిత బస్సు ప్రయాణాన్ని శ్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం జరిగింది రాష్ట్రంలో అమరావతి నిర్మాణం పోలవరం పూర్తి చేయడం ఒకపక్క పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించడం డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం కానిస్టేబుల్ ఉద్యోగాలు 6000 భర్తీ చేయడం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం వీటన్నింటిని నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన మాటకి కట్టుబడి పని చేసేటటువంటి కూటి మీ ప్రభుత్వాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని మంత్రి నారా లోకేష్ నాయకత్వాన్ని బలపరిచి వారికి ఆశీస్సులు ఇచ్చి పది కాలాలపాటు వారి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి మనకోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం తపన పడేటటువంటి చంద్రబాబు నాయుడు ని ఆశీర్వదించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గురువారెడ్డి విజ్ఞప్తి చేశారు ఇటీవల ఎస్టీ కాలనీకి చెందిన ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి తెలుగుదేశం సభ్యత్వం ఉండడంతో వారికి ఐదు లక్షల రూపాయలు బీమా పరిహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్ లోకేష్ శాంక్షన్ చేయడం జరిగింది వారి అకౌంట్లో జమ చేయడంతో ఆ ఇంటి వద్దకు వెళ్లి సతీమణి ద్వారా వారికి కృతజ్ఞతలు తెలియపరుస్తూ మీడియా రి కార్డ్ చేయడం జరిగింది ఇంటింటికి వెళ్లి కరపత్రాన్ని అందజేస్తూ వారి ద్వారానే వారికి ఏమి సంక్షేమం అందిందో విషయాలను తెలుసుకుంటూ ఒక ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ మండల పార్టీ నాయకులు సదాశంకర్ నాయుడు గ్రామ మాజీ సర్పంచ్ ఆర్ శివ శంకర్ రెడ్డి బూత్ కమిటీ కన్వీనర్లు శంకర్ రెడ్డి మునికృష్ణ పార్టీ నాయకులు వెంకటేష్ ఎస్టి నాయకులు వెంకటసుబ్బయ్య శంకరయ్య వెంకటమ్మ విద్యా కమిటీ అధ్యక్షులు పెంచు రెడ్డి చెల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పొంగళ్ళు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆషాడమాసం మంగళవారం సందర్భంగా వాసవి మహిళా సమాజం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు. ఆషాడ మాసం





మంగళవారం సందర్భంగా గూడూరు వాసవి మహిళా సమాజం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు స్థానిక శివాలయం లో అమ్మవారికి పొంగళ్ళు తయారు చేసి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వాసవి దేవస్థానం వరకు వచ్చి అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆషాడ మాసం మంగళవారం సందర్భంగా అమ్మవారికి పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించామని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారని మహిళా సమాజం ఉపాధ్యక్షురాలు పాదర్తి సుప్రజ తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు పోకూరు చంద్రకళ ,సెక్రటరీ భీమవరం ఉషా ,సభ్యులు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు

## రెవెన్యూ, అటవీ శాఖ, ఎల్ నినో ప్రభావం పై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రం లోని రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాలు, 22ఏ, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, అటవీ భూములు, వ్యవసాయం పై ఎల్ నినో ప్రభావం తదితర అంశాల పై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, జేసి ఆర్.గోవింద రావు, డిఆర్ఓ జి. నరసింహులు, తిరుపతి, శ్రీ కాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డిఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, అగ్రికల్చర్ జే డి ప్రసాద్ రావు, ల్యాండ్స్ అండ్ సర్వే ఏ డి రామ చంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రీ సర్వే ను సమర్థవంతంగా నిర్వహించాలని రీ సర్వే కు వెళ్ళే ముందు భూ యజమానికి ముందస్తు సమాచారం పంపాలని తెలిపారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డు ల డిజిటలై జేషన్ ను తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు. ఎల్ ని నో కారణంగా వాతావరణం వేడెక్కడంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతులు కృత్రిమ ఎరువుల పై ఆధారపడకుండా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.

## అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలు పెన్షన్ పి ఎఫ్ ఈఎన్ఐ అమలు చేయాలని ఈ నెల 31వ తేదీ నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం




చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు రెహనా బేగం వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈనెల 31వ తేదీ నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నా పోస్టర్ను విడుదల చేశారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు రెహనా బేగం మాట్లాడుతూ అనేక రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని ప్రైవేటు ఔట్సోర్సింగ్ విధానంలో తీసుకుంటున్నారని అన్నారు చాలీచాలని జీతాలతో అంగన్వాడీ వర్కర్లు పనిచేస్తున్నారని 2019 సంవత్సరము నుండి అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెరగలేదని గుర్తు చేశారు అంగన్వాడీ వర్కర్ల డిమాండ్ల పరిష్కారం కొరకు ఈనెల 31వ తేదీ నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్మికులంతా పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఇందిరావతి, ప్రభావతి ,లక్ష్మీ ,ఆసియా బేగం, ముని కుమారి ,అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదుం శోభన్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదుం శోభన్ బాబును రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది ఈ మేరకు మంగళ వారంరాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు నియామక ఉత్తర్వులు చేశారుఆదేశాల



ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఆదేశాలను పాటిస్తానని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ విద్య వైద్యం ఉపాధి రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాలలో అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు అనంతరం ఆయన తిరుపతి సిమ్స్ హాస్పిటల్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కొట్టే నరసింహా రెడ్డి , కొల్లం గుంట ముని రామిరెడ్డి, చంద్రగిరి రంజిత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సన్నిధిలో ఏపీ అడిషనల్ సీఈవో

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

ఆంధ్రప్రదేశ్ అడిషనల్ సీఈవో, చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకోగానే శ్రీకాళహస్తి మండల తహసిల్దార్



టీవీ సుబ్రహ్మణ్యం పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం అధికారులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దర్గా అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం అందించిన గజల్ శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్
పట్టణంలోని స్వర్ణముఖి నది తీరంలో వెలసిన హజరత్ జూమ్ లేషా పీర్ దర్గా అభివృద్ధి కోసం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ రూ.1 లక్ష విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దర్గా ఆవరణలో భక్తుల సౌకర్యార్థం రూఫ్‌టాప్ నిర్మాణం, మరుగుదొడ్లు, భక్తులు వంటలు చేసుకునేందుకు ప్రత్యేక ప్రదేశం ఏర్పాటు చేయడానికి సుమారు రూ.10 లక్షల వ్యయం అవుతుందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తన వంతు సహాయంగా మొదటగా రూ.1 లక్ష విరాళం అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే,మత సామరస్యానికి అతీతంగా జరుగు ఈ కార్యక్రమంనకు అందరూ చేయి చేయి కలిపి సహకరిస్తే భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఈ మంచి కార్యక్రమం విజయవంతమవుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్గా పెద్దలు సయ్యద్ అహ్మద్, సయ్యద్ బాబా ఫరీద్, ఉరుసు కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, ఉదయ్, జమురుద్దీన్ భాష పాల్గొన్నారు.

## నెల్లిపూడిలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వ విజయోత్సవ ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని నెల్లిపూడి టిడిపి నాయకుడు ఎంబేటి పోలయ్య తెలిపారు. టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు నెల్లిపూడిలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ విజయోత్సవ కరపత్రికను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ హయాంలోనే పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలకు వివరించి, కూటమి ప్రభుత్వ విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంభాల మస్తాన్, ఎంబేటి పోతయ్యతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవల బలోపేతం కొరకు వినతి పత్రాలు సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
తిరుపతి జిల్లా సామాజిక చైతన్య వేదిక పనిచేస్తున్న రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల లోని ఆయా పోస్టులు భర్తీ కానీ 11 అంగన్వాడీ కేంద్రాలు,



సొంత భవనాలు అవసరం ఉన్న 16 అంగన్వాడీ కేంద్రాలు, అసంపూర్తిగా ఆగిపోయిన 3 అంగన్వాడీ కేంద్రాలలో భవనాలను గుర్తించి సామాజిక చైతన్య వేదిక సభ్యులు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి, శ్రీకాళహస్తి డివిజన్ ఆర్డీవో కి గ్రామస్థుల తరపున వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రంలో పైన పేర్కొన్న గ్రామాల నుంచి కుటుంబాలు, తిరుపతి జిల్లా సామాజిక చైతన్యవేదిక సభ్యులు జయలక్ష్మి, బోస్, చంద్రశేఖర్, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభినందనలు పొందుతున్న ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో మేర్లపాక టోల్ ప్లాజా వద్ద ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో ప్రతిరోజు ఏర్పేడు మండలంలో వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ ప్రజలకు చేరువుగా అందుబాటులో ఉంటూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి వెళితే సురక్షితమని అదేవిధంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై వారి యొక్క మంచి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను ఉద్దేశించి వాహన తనిఖీలో భాగంగా ఇలాంటి మంచి మాటలు కూడా యువతకు సున్నితంగా అర్థమయ్యే పరిధిలో వారికి వివరించడం జరుగుతుంది. ప్రజల బాధ్యతే మా లక్ష్యం అని ప్రతి రోజు కూడా వారి యొక్క సిబ్బందిని వాహనాల తనిఖీలో భాగంగా యువతకు మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని వివరిస్తూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా తనదైన శైలిలో కట్టుదిట్టం చేస్తూ మంచి అధికారిగా ముద్ర వేసుకున్న ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డిని కొత్తగా విచ్చేసినటువంటి ఏర్పేడు ఎస్సైని వారి యొక్క సిబ్బందిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## కందాడు దళితుల భూ వివాదాన్ని పరిష్కరించండి

### సిపిఎం డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
ఏర్పేడు మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక శంఖారామం కార్యక్రమంలో భాగంగా వెలుగులోకి వచ్చిన కందాడు గ్రామంలోని దళితుల భూ సమస్యను పరిష్కరించాలంటూ స్థానిక సిపిఎం నాయకులు కందాడు సచివాలయం అధికారులకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. కందాడు దళిత వాడకు చెందిన 30 మంది రైతులకి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్కరికి విస్తీర్ణం 0.5 ఎకరాలు చొప్పున ఇచ్చిందని. అప్పటినుండి సాగు చేసుకుంటున్న ఆ రైతుల భూమిని ఇటీవల రేణిగుంటకు చెందిన కొందరు తమదంటూ జెసిబిలతో చదును చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తమ జీవనోపాధికి ఆ భూమి తప్ప మరేమీ లేదన్నారు. పంచాయతీ రెవెన్యూ అధికారులు స్పందించి తాము భూమికి విముక్తి కలిగించాలని లేదా మరోచోట ప్రత్యామ్నాయ భూమిని చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాంబాబు, నాగరాజు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన కుటుంబీకులు గ్రామస్తులు

- గ్రామంలో వీరంగం సృష్టించి, స్టేషన్ లో విచక్షణారహితంగా కొట్టారు
- ఫిర్యాదుదారుడు సంజీవని హరి జనసేన పార్టీ అధ్యక్షుడు కావడంతో రంగంలోకి దిగిన దేవర మనోహర్
- అధికారం అండతో పోలీసులను పావులుగా వాడుకున్న వైనం
- కుటుంబంతో సహా స్టేషన్ కు తరలించి చిత్రవధ చేయడంతోనే ఆత్మహత్య









ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం: అమాయకుల ప్రాణాలను రక్షించాల్సిన రక్షక భటులే భక్షకులుగా మారుతున్న వైనానికి మండలంలోని రాయలచెరువు గ్రామంలో చోటుచేసుకున్న ఘటన తార్కాణంగా నిలిచింది. ఈ మేరకు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి మృతుడు సుబ్రమణ్యం కుటుంబానికి న్యాయం చేయాలంటూ మంగళవారం మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన కుటుంబీకులు గ్రామస్తులు. ఓ రెండు కుటుంబాల మధ్య చిన్న న్యూసెన్స్ కేసులో అత్యుత్సాహం ప్రదర్శించి ఓనిండు ప్రాణాన్ని బలిగొన్నారు. పోలీసుల వేధింపులు తాళ్లలేక, విచక్షణ రహితంగా కొట్టడంతో శారీరకంగా మానసికంగా కృంగిపోయిన సుబ్రహ్మణ్యం ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ఘటన విధితమే..అయితే రామచంద్రాపురం పోలీసులు అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతూ, పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం ఓ నిండు ప్రాణాన్ని బలిగొందనీ. చిన్నపాటి న్యూసెన్స్ కేసుకు బూట్లతో తన్ని, లాఠీలతో దాడి చేసి పోలీసులే సుబ్రమణ్యం పైశాచికత్వానికి పరాకాష్ట చూపారంటూ మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మీడియా ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఏం జరిగింది?

సోమవారం రామచంద్రపురం రాయల చెరువులో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే... సుబ్రహ్మణ్యంపై ఫిర్యాదు చేసిన సంజీవని హరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కావడంతో, నియోజకవర్గ ఇంచార్జ్ దేవర మనోహర్ నుంచి డీఎస్పీతో రామచంద్రపురం ఎస్సైకి నేరుగా ఫోన్లు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఎలాంటి మహిళా పోలీసులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా సుబ్రహ్మణ్యం భార్య నిర్మల, మైనర్ కొడుకు ప్రశాంత్, జయమ్మలను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించే నేపథ్యంలో గ్రామస్తులందరూ చూస్తుండగానే ఓ హెడ్ కానిస్టేబుల్ వీరంగం సృష్టించి, బూట్లతో తన్నుకుంటూ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఈడ్చుకెళ్లారు. స్టేషన్‌లో విచారణ పేరుతో కన్నతండ్రిని విచక్షణా రహితంగా కొడుతుంటే మైనర్ కుమారుడు ప్రశాంత్ పోలీసులను ప్రశ్నించాడు. దీంతో మరింత రెచ్చిపోయిన పోలీసులు అతికిరాతకంగా సుబ్రహ్మణ్యంలాఠీలతో దాడికి పాల్పడ్డాడు. శారీరకంగా, మానసికంగా తీవ్రంగా కుంగిపోయిన సుబ్రహ్మణ్యం... అవమాన భారంతో పోలీసుల వేధింపులను తలచుకుని మనోవేదనతో ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు వదిలాడు. ఇంటి పెద్దదిక్కును ఆకుటుంబం రోడ్డున రోడ్డున పడిందని సమీప బంధువులు గ్రామస్తులు ఆవేదన చెందారు. సుబ్రమణ్యం కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి తమ్ముడు గురవయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ ఘటనపై తీవ్ర వ్యతిరేకత రావడంతో అప్రమత్తమైన పోలీసులు, తమపై వచ్చిన నిందలను తుడిచిపెట్టేందుకు రంగంలోకి దిగారు. ఫిర్యాదుదారు డిపై ఒత్తిడి తెచ్చి, పోలీసు ఉన్నతాధికారులు, గ్రామస్తుల నడుమ బాధితులకు నష్టపరిహారం ఇప్పించేలా ఒప్పందం కుదుర్చుకుని, ఎలాగైనా కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పోలీసుల హైడ్రామా అనంతరం హడావుడిగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## నైపుణ్యాభివృద్ధిలో విశిష్ట సేవలు.. అమర రాజాకు ప్రతిష్ఠాత్మక పురస్కారం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో విశిష్ట సేవలందిస్తున్న అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రతిష్ఠాత్మక సోషల్ ఇంపాక్ట్ ఎక్సలెన్స్ అవార్డు--2026'ను అందుకుంది. అమర రాజా సంస్థ మద్దతుతో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రానికి హైదరాబాద్‌లో జరిగిన పీఎంఐ పర్ల్ సిటీ హైదరాబాద్ చాప్టర్ వార్షిక అవార్డ్స్--2026 కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రదానం చేశారు. యువత సాధికారత, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో విశేష కృషి చేస్తున్నందుకు ఈ అవార్డును అందజేశారు. భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు, ప్రస్తుతం అంతర్జాతీయ ద్రవ్య నిధి లో భారతదేశం, దక్షిణాసియా తరపున కార్యనిర్వాహక డైరెక్టర్‌గా ఉన్న కృష్ణమూర్తి వి. సుబ్రహ్మణ్య సమక్షంలో అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ డీన్ రవికుమార్, రాజన్న ఫౌండేషన్ మేనేజర్ బాలసుబ్రమణ్యం పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్ మాట్లాడుతూ, సమాజాభివృద్ధి పట్ల తమ సంస్థ నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి వారి జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని, ఈ గుర్తింపు మరింత సేవా విస్తరణకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. మర రాజా గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాజన్న ఫౌండేషన్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, సమాజానికి తిరిగి ఇవ్వాలనే విలువలతోనే సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. యువతకు నైపుణ్యాలను అందించడం ద్వారా కుటుంబాలు, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నామని చెప్పారు. ఈ అవార్డు సంస్థ బృందం, శిక్షకులు, భాగస్వామ్య సంస్థలు, శిక్షణ పొందిన యువత సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ, కెరీర్ మార్గదర్శకత్వం, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వేలాది మంది యువతను ఉద్యోగాలు, స్వయం ఉపాధి వైపు తీర్చిదిద్దుతున్న అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు ఈ అవార్డు మరో ప్రతిష్ఠాత్మక గుర్తింపుగా నిలిచిందని రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్ తెలిపారు.

## డిఎస్సీలో దగా.. మంత్రి నారా లోకేష్ దిగి పోవాలి..!

- తిరుపతిలో వైసీపీ యువజన, విద్యార్థి విభాగాల భారీ ఆందోళన
- 'డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి..
- మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదు'
- మాజీ మంత్రి ఆర్.కే. రోజా







ప్రజాభూమి,ప్రతినిధి తిరుపతి రూరల్
డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేసి దిగిపోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ రెండో గేటు వద్ద భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీలో మాజీ మంత్రి ఆర్.కే. రోజా పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత, విద్యార్థులు, నిరుద్యోగులు "మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ", "లోకేష్ డౌన్.. డౌన్", "డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణ జరపాలి" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆందోళనను ఉద్దేశించి మాట్లాడిన ఆర్.కే. రోజా.. డీఎస్సీ నియామకాల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ అక్రమాలు, స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు వెలుగులోకి వచ్చినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ అక్రమాలకు బాధ్యుడైన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. క్రీడా ప్రాధికార సంస్థలో 420 జీవో తెచ్చి.. 427 పోస్టులను అనర్హులకు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ మొత్తం అక్రమాల మయంగా మారిందని, నిజాలు బయటకు రావాలంటే సీబీఐతో విచారణ తప్పనిసరన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి అక్రమాలపై కేంద్ర మంత్రులే రాజీనామా చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని తప్పించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల హామీలన్నింటినీ తుంగలో తొక్కిందని ఆరోపించిన ఆమె రూ.7 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేశారని, లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలతో నిరాశకు గురై 191 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ హయాంలో లక్షా 30 వేలకుపైగా ఉద్యోగాలు పారదర్శకంగా భర్తీ చేశామని, ప్రస్తుతం 16వేల పోస్టుల డీఎస్సీని అవినీతికి అడ్డాగా మార్చారని విమర్శించారు. లోకేష్ రాజీనామా చేసేంత వరకు మా ఉద్యమం ఆగదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌కు ఘాటుగా స్పందించిన మాజీ మంత్రి రోజా "డీఎస్సీ అక్రమాలపై ఎక్కడ విచారణ జరిగినా మేము సిద్ధం. నేను వస్తా.. మా పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని, కురసాల కన్నబాబు, బొత్స సత్యనారాయణ అందరు వస్తారని నిజాయితీగా విచారణ జరిపిస్తే నిజాలు బయటపడతాయని సవాల్ విసిరారు.

**ప్లకార్డులు, నినాదాలతో హోరు...**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత చేపట్టిన శాంతియుత నిరసన ర్యాలీలో ప్లకార్డులు, నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మాజీ మంత్రి రోజాతో పాటు విద్యార్థి, యువజన సంఘాల నేతలు అందరూ ప్లకార్డులు చేతబట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు. వందలాది మంది యువత, విద్యార్థులు వెంట నడుస్తుండగా ర్యాలీ ముందుకు సాగుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. చివరగా అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులు అర్పించి కూటమి ప్రభుత్వంకు కళ్లుతెరిపించి యువత, విద్యార్థులకు మంచి చేసేలా చూడాలని అంబేద్కర్ ను వేడుకున్నారు. ఈ ర్యాలీలో చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, వెంకటగిరి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది, ఆధ్యాత్మికవేత్త శ్రీనివాసులు గౌడ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది, ఆధ్యాత్మికవేత్త శ్రీనివాసులు గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ ఆదివారాహి టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మహా రుద్ర వారాహి స్వామి మాట్లాడుతూ, న్యాయరంగంతో పాటు సనాతన ధర్మ ప్రచారం, ఆధ్యాత్మిక సేవలో శ్రీనివాసులు గౌడ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర ప్రముఖ నాయకుడు మబ్బు దేవనారాయణ రెడ్డి, పలువురు ప్రముఖ న్యాయవాదులు, సామాజికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని శ్రీనివాసులు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు వి.జీ. నారగోని, సినీ నటులు ఉత్తేజ్, రోలర్ రఘు తదితరులు టెలిఫోన్ ద్వారా శ్రీనివాసులు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు గౌడ్ తనకు ప్రత్యక్షంగా, టెలిఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మహా రుద్ర వారాహి స్వామి, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, న్యాయవాదులు, స్నేహితులు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బలహీన వర్గాల ప్రజలను భగవంతుని ఆశీస్సులకు చేరువ చేయడమే శ్రీ ఆదివారాహి సేవా సైన్యం ట్రస్ట్ ధ్యేయం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సమాజంలోని బలహీన వర్గాల ప్రజలను భగవంతుని ఆశీస్సులకు చేరువ చేసి, వారిలో సనాతన ధర్మంపై విశ్వాసం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే శ్రీ ఆదివారాహి సేవా సైన్యం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ మహా రుద్ర వారాహి స్వామి తెలిపారు. తిరుపతి గాంధీపురంలో హిందూ చైతన్య వేదిక మరియు శ్రీ ఆదివారాహి సేవా సైన్యం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ధార్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ ఆదివారాహి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తుల విశేష స్పందనతో కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహా రుద్ర వారాహి స్వామి మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని పేర్కొన్నారు. నేటి యువతలో ధార్మిక చైతన్యం, దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం కాలానుగుణ అవసరమని అన్నారు. హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం, దేవాలయాల పరిరక్షణ, గోసంరక్షణ, అన్నదాన కార్యక్రమాలు, పేదలు మరియు బలహీన వర్గాల సంక్షేమం, ధార్మిక అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని వివరించారు.



హిందూ చైతన్య వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ, హిందూ సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణ భావనలను బలోపేతం చేయడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించేందుకు, దేవాలయాల పరిరక్షణకు, సామాజిక సేవా కార్యక్రమాలకు రెండు సంస్థలు సమన్వయంతో పనిచేస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా హిందూ యువకులతో ధార్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు, ధర్మ ప్రచార యాత్రలు, యువతకు ఆధ్యాత్మిక శిక్షణ శిబిరాలు, గోసేవ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు, దాతలు, సేవా సైన్యం సభ్యులు, హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులకు ట్రస్ట్ చైర్మన్ మహా రుద్ర వారాహి స్వామి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన భూముల ఆక్రమణలపై దళిత, గిరిజన సంఘాల ఆందోళన గళం

## స్మశాన స్థలాలు, ప్రభుత్వ భూములు పరిరక్షించి అర్హులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి -- బుచ్చినాయుడుకండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో దళిత, గిరిజన సామాజిక వర్గాల హక్కుల రక్షణ, సామాజిక న్యాయ సాధన కోసం అన్ని సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, గిరిజన ప్రగతి సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధుల ఉమ్మడి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గాజులపెల్లూరు గిరిజనుల స్మశాన స్థలాన్ని కొందరు దురాక్రమణదారులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. దీనివల్ల గిరిజనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ అంశంపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర అటవీ భూ సర్వే భూములను రెవెన్యూ డివిజనల్ అధికారి సమక్షంలో పరిశీలించి, అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉమ్మడి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. సుమారు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేద గిరిజన కుటుంబాలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నేర్పకోట పరిధిలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు



కేటాయించిన భూములను కొందరు స్థానిక నేతలు, భూస్వాములు దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపించారు. మరణించిన వ్యక్తి పేరుపై కూడా జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను వెంటనే రద్దు చేసి, నిరుపేద హరిజనులు, గిరిజనులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తకండ్రిగ గిరిజన గ్రామానికి వర్షాకాలంలో తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, అటవీ ప్రాంతం మీదుగా రహదారి సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, ఎఐటీయూసీ నాయకుడు కత్తి హేమచంద్ర, కటి సుబ్బరాయుడు, న్యాయ విభాగం నాయకులు టి. బాలసురేష్, సమ్మతి తిరుపాల్, ధర్మారెడ్డి, శివ, డి. రాజయ్య, బి. చంద్రయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. నల్లగూరి రామయ్య, మండల కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ డిమాండ్లను అధికారులకు అందజేశారు.

# శ్యామ్ నందన్ కోసం పులివెందుల ప్రజల చేయూత - ఒకే రోజులో రూ.1 లక్ష"

ప్రజాభూమి,పులివెందుల



ఎస్ఎంఎ టైప్-1 వ్యాధితో బాధపడుతున్న శ్యామ్ నందన్ చికిత్స కోసం పులివెందుల ప్రజలు మానవత్వం చాటారు. ఒకే రోజులో రూ.1 లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు. శ్యామ్ నందన్‌కు ఈ వ్యాధికి ఇంజక్షన్ కోసం రూ.16 కోట్లుఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న తపస్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్ర ప్రసాద్ రెడ్డి పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విరాళాలు సేకరించారు. ఈ కలెక్షన్‌లో రూ.70 వేలు నగదు రూ.30 వేలు ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.1 లక్ష వచ్చిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ చంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రజలు ఇంతగా ఆదరిస్తారని ఊహించలేదని, పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. "మీరు ఇచ్చే ప్రతి రూపాయి శ్యామ్ నందన్‌ను కాపాడటానికి ఉపయోగపడుతుంది. పులివెందుల ప్రజల రుణం తీర్చుకోలేనిది" అన్నారు. ఇంకా సహాయం చేయదలచిన వారు 9739940430లినెంబర్‌కు ఫోన్‌పే చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్తి పైరులో గులాబీ రంగు పురుగు నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి

## -మండల వ్యవసాయాధికారి రమేష్

ప్రజాభూమి లింగాల



మండలంలోని దొండ్లవాగు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రత్తి చేన్లను మండల వ్యవసా యాధికారి అంగోత్ రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతు పోచమిరెడ్డి రమణారెడ్డి సాగు చేస్తున్న ప్రత్తి పైరును ఇతర రైతులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రమేష్ మాట్లాడుతూ, వర్షాకాలం (ఖరీఫ్)లో సాగు చేసిన ప్రత్తి పైరులో సకాలంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రత్తి పైరు తొంభై రోజుల దశలో ఉందని, ఈ సమయంలో గులాబీ రంగు రంధ్రం చేసే పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీని నివారణకు లీటరు నీటికి 0.25 మిల్లీలీటర్ల ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మిల్లీలీటర్ల క్లోరాంత్రానిలిప్రోల్ లేదా 2.5 మిల్లీలీటర్ల బారజైడ్ పురుగుమందులో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ మందుతో పాటు పైరుకు బలాన్నిచ్చే 13:0:45 (ఎరువు) ను లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి చేనుపై పిచికారీ చేయాలని రైతులకు స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే ప్రకృతి వైపరీత్యాలు, పురుగుల ఉధృతి వల్ల కలిగే నష్టాల నుంచి ఉపశమనం పొందేందుకు రైతులందరూ తమ పంటలకు తప్పనిసరిగా పంటల బీమా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామసముద్రం రైతు సేవా కేంద్రం బాధ్యులు గంగాధర్, సేంద్రీయ వ్యవసాయ బృందం సభ్యులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు వెలవెల... ప్రైవేట్ బడులు కళకళ

## - 972 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు తగ్గాయి.. 5.86 లక్షల మంది విద్యార్థుల కోత

## - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు వెలవెలబోతుండగా, ప్రైవేట్ పాఠశాలలు కళకళలాడుతున్నాయని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల సంఖ్యతో పాటు వాటిలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గుతుండగా, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య, విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 45,991 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా, 2025-26 నాటికి ఆ సంఖ్య 45,019కు తగ్గిందని, అంటే 972 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు తగ్గాయని పేర్కొన్నారు. ఇదే కాలంలో ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 478 పెరిగిందన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 2023-24లో 41,75,600 ఉండగా, 2025-26 నాటికి 35,89,160కు తగ్గిందని, అంటే 5,86,440 మంది విద్యార్థులు తగ్గారని తెలిపారు. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 2,86,916 పెరిగిందన్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై స్వీయప్రచారం చేసుకోవడం కంటే ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే పటిష్టమైన, నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# భూ తగాదాతో హత్య

## తండ్రి హత్యతో అనాథలైన ఇద్దరు బాలికలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామంలో భూ తగాదాల కారణంగా ఒక వ్యక్తి దారుణంగా హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామానికి చెందిన జింక అంకాలయ్య (45)సోమవారం అర్ధరాత్రి హత్యకు గురయ్యాడు.



అంకాలయ్యకు తన సోదరులతో భూ వివాదం ఉండడంతో గతంలో ఎల్లనూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి అంకాలయ్య అన్న కుమారుడు ప్రేమ్ కుమార్ చంపుతానని బెదిరిస్తుండడంతో అతను తన ఇద్దరు కుమార్తెలను నల్లపురెడ్డి పల్లిలోని హాస్టల్‌లో చేర్పించి, సింహాద్రిపురంలో అద్దెకు ఉంటూ పనులు చేసుకుంటున్నాడు. సోమవారం కూతుర్లను కలిసి పుస్తకాలు కొనిపించి హాస్టల్‌లో వదిలిన అనంతరం నల్లపురెడ్డిపల్లిలోని ఒక బ్యాంకు సమీపంలో చెట్టు కింద నిద్రిస్తున్న అంకాలయ్యను ప్రేమ్ కుమార్ బండరాయితో తలపై మోది హత్య చేశాడు. తల్లి తండ్రి లేక ఇద్దరు కుమార్తెలు అనాథలు అయ్యారు. సమాచారం అందుకున్న డీఎస్పీ మురళి నాయక్, ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశ భవిష్యత్ యువతదే - మత్తు రహిత సమాజం కోసం విద్యార్థుల కదం

## - మత్తు రహిత సమాజం కోసం ర్యాలీ

ప్రజాభూమి,పులివెందుల



మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో భాగంగా లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ ఫాదర్ బ్రిట్టో అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దినేష్ మెడికల్ సెంటర్ వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డివ్యాఖ్యాత నాగేశ్వర్ రెడ్డిలిపాల్గొని మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణా మాల గురించి విద్యార్థులకు వివరించారు. యువత మత్తుకు దూరంగా ఉండి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని వారు సూచించారు. కరెస్పాండెంట్ ఫాదర్ ప్రభుదాస్,వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ మాట్లాడుతూ మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశ భవిష్యత్ యువతదే, మత్తు వద్దు ఉజ్వల భవిష్యత్ ముద్దు అనే నినాదాలతో విద్యార్థులు పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో ఏపీ క్రీడాకారుల అద్భుత విజయం

ప్రజాభూమి, విజయవాడ



ఇండియా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జమ్ము తావి (జమ్ము ఉ కాశ్మీర్)లో జూలై 24 నుంచి 26 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ తరపున పాల్గొన్న రాష్ట్ర క్రీడాకారులు విశేష ప్రతిభ కనబర్చి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్ సీనియర్ పురుషుల డబుల్స్ విభాగంలో తేజేంద్ర--హరిప్రసాద్ జోడీ ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల సింగిల్స్‌లో స్నేహితా రెడ్డి ప్రథమ స్థానం సాధించగా, మిక్స్‌డ్ డబుల్స్‌లో హర్షవర్ధన్ రెడ్డి--స్నేహితా రెడ్డి జోడీ ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని దక్కించుకుంది. అండర్-14 బాలికల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో దివ్య ప్రథమ స్థానం సాధించింది. డబుల్స్‌లో సునీత--హారిక జోడీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో ముక్త--సంజుశ్రీరామ్ జోడీ ప్రథమ స్థానాలు సాధించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. కబడ్డీ విభాగంలో భరత్, సంతోష్, జగన్, పవన్, మణిదీప్, తరుణ్, సాయిల్, మోక్షిత్, లక్ష్మి, కిరణ్, గౌస్, కార్తీక్‌లతో కూడిన ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రథమ స్థానం సాధించారు. ఫుట్‌బాల్ అండర్-14 విభాగంలో ఏకాంత్, అబ్రార్, చైతన్య, హర్ష, అయాన్, అశ్వత్, అఖిల్‌లతో కూడిన జట్టు తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ విజయాల సందర్భంగా విజేతలైన క్రీడాకారులు, కోచ్‌లను ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి, రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గురు పౌర్ణమి సందర్భంగా రెండు రోజుల ఆధ్యాత్మిక విద్యా శిక్షణ

## - శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో జూలై 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు ఆధ్యాత్మిక విద్యా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ధ్యానం ప్రాముఖ్యత, సమయపాలన, మంచి అలవాట్లు, తల్లిదండ్రులు--గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైర్డ్ సీనియర్ మేనేజర్, పిరమిడ్ జ్ఞాన పీఠాల మేనేజింగ్ ట్రస్టీ కె. శ్రీనివాసరావు ముఖ్య వక్తగా హాజరై ధ్యానం, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేయనున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన విలువలను అలవర్చుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి కోరారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

ప్రజాభూమి,పులివెందుల

మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో కుటుంబ కలహాలతో సరళ అనే వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు నల్లపరెడ్డి పల్లె గ్రామానికి చెందిన నాగమల్లేష్ సరళ భార్యాభర్తలు. నాగ మల్లేష్ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే సోమవారం భార్య భర్తల మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో భార్య సరళ క్షణికావేశంతో ఇంటిలోని ఫ్యానుకు ఉరివేసుకుంది ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ సరళ మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయమై పోలీసులు వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారు తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ప్రతి రైతుపంట నమోదు తప్పనిసరి

## క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ గడువు ఈనెల 31 వరకు

## మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలోని ఎర్రబల్లి 2 రైతు సేవకేంద్రం లో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ లో ముఖ్యమైన పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరు రైతు సేవ సిబ్బంది ని సంప్రదించి తమవంతు బాధ్యత గా చేపించు కోవాలని తెలిపారు. ఖరీఫ్ లో సాగు చేసిన



ప్రతి పంట పంట నమోదు చేయాలని తెలిపారు. పంట నమోదు చేపించుకొన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటివరకు ఇప్పటివరకు పులివెందుల మండలంలో 5069 ఎకరాలలో పంట నమోదు పూర్తయినట్లు ఆయన వివరించారు. పులివెందుల మండలంలో అరటి 2919 ఎకరాలు బత్తాయి1845 ఎకరాలు, వేరుశనగ 40 ఎకరాలు పత్తి265 ఎకరాలు పంట నమోదు పూర్తయిన ట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు పంట నమోదు చేయించుకొని రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు .క్రాప్ ఇన్సూరెన్సు గడువు ఈ నెల 31 వరకుపొడి గించారు కనుక రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రెడ్డి, రైతు సేవ కేంద్ర సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుమారుడి భవిష్యత్తుకు భరోసా

## -ల్యాప్‌టాప్‌తో ప్రోత్సహించిన మిత్రబృందం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి తమిళనాడు రాష్ట్రం తంజావూరులోని సహస్ర కళాశాలలో ఇంజినీరింగ్ సీటు సాధించిన ధర్మవరం పట్టణానికి చెందిన గిరిరాజు ప్రసాద్ కుమారుడు సాగర్ కు ఆయన తండ్రి స్నేహితులు ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు. మంగళవారం ధర్మవరం చేరుకున్న మిత్రబృందం, ఉన్నత విద్యాభ్యాసానికి ఉపయోగపడే ల్యాప్‌టాప్‌ను బహుకరించి సాగర్‌ను సత్కరించారు. హిందూపురం పట్టణానికి చెందిన గిరి రాజు ప్రసాద్ స్నేహితులు గానా మోహన్, కాలువ రఘు, సుమోసిన, వెంకోబారావు, ప్రభాకర్, సిద్ధగంగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, విద్యార్థి ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అన్నారు. సాగర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మరింత రాణించి కుటుంబానికి, ప్రాంతానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మిత్రబృందం భరోసా కల్పించింది. ఈ సందర్భంగా సాగర్, అతని తల్లిదండ్రులు మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం స్నేహబంధానికి, ప్రతిభను ప్రోత్సహించే సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి -మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండలం మణే సముద్రం సమీపంలోని ఏ-1 స్టీల్ ఫ్యాక్టరీ వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర ఐగాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం సోమందేపల్లి మండలం రూకలపల్లి గ్రామానికి చెందిన చాకలి గోవిందు మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మినీ ట్రక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోవిందు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రుడిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, జులై 29, 2026

12




## 100 ప్రభుత్వ పాఠశాలలకు జెనీ-బాక్స్ సైన్స్ కిట్లు పంపిణీ

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, ప్రయోగాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు 100 ప్రభుత్వ పాఠశాలలకు జెనీ-బాక్స్ సైన్స్ కిట్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం పంపిణీ చేశారు.విజయవాడ అర్బన్ పరిధిలోని సీవీఆర్ మునిసిపల్ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (APCOST) ఆధ్వర్యం లో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, లీప్, ఎస్‌సీఈఆర్‌టీ, జెనీ సైన్స్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ కిట్లను అందజేశారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులకు కిట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మక విద్యను బలోపేతం చేయడానికి సైన్స్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృక్పథం పెంపొందించేందుకు ఇవి దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాల ను సాధించాలని సూచించారు.ఏపీకాస్ట్ సభ్య కార్యదర్శి డా. కె. శరత్ కుమార్ మాట్లాడుతూ జెనీ-బాక్స్ కిట్ల ద్వారా 40 రకాల సైన్స్ ప్రయోగాలు నిర్వహించే అవకాశం ఉందని, ఇవి విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్–2026 పోస్టర్లను ఆవిష్కరించి, 10 నుంచి 17 ఏళ్ల విద్యార్థులు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్‌జేడీ జి. నాగమణి, డీఈవో ఎల్. చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్. రమేష్ బాబు, జెనీ సైన్స్ వ్యవస్థాపకుడు ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## డిఎస్సీ అక్రమాలపై నైతిక భాధ్యత వహించి నారా లోకేష్ రాజీనామా చేయాలి

కృష్ణా జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యువజన మరియు విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీలో" పాల్గొన్న యువనేత సింహాద్రి వికాస్




డీఎస్సీ నియామకాలలో అక్రమాలు,ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం,నిరుద్యోగ భృతి,నీట్ పేపర్ లీకేజీ డిమాండ్ పై ఆందోళన...

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డీఎస్సీ ఉద్యోగాల్లో అక్రమాలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయల్లో విద్యార్థులకు జరిగిన అన్యాయంపై కృష్ణాజిల్లా యువజన, విద్యార్థి విభాగం ర్యాలీకి అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు తనయులు యువనేత సింహాద్రి వికాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో యువత విద్యార్థులు పార్టీ నేతలు పాల్గొని అక్కడ నుంచి మచిలీపట్నం లోని లక్ష్మి టాకీస్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి తదుపరి మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద వరకు ర్యాలీగా వెళ్లిన కృష్ణాజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నాని ,కృష్ణాజిల్లా జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికా , మచిలీపట్నం ఇంచార్జి పేర్ని కిట్టూ ,పెడన ఇంచార్జి ఉప్పాల రాము,పెనమలూరు ఇంచార్జి దేవభక్తుని చక్రవర్తి, కృష్ణా జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగుమాల కాళీ , విద్యార్థి విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు చైతన్య జడ్పిటిసిలు, ఎంపీటీసీలు,విద్యార్థి, యువజన విభాగాల నాయకులు,రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు,కార్యకర్తలు విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ అనుసంధానం, నాణ్యత, సాంకేతికతతో ఎంఎస్‌ఎంఈల పోటీతత్వాన్ని పెంపొందించాలి

మచిలీపట్నంలో రెండు రోజుల వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈలు) మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని పోటీతత్వాన్ని పెంపొందిం చుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. "మార్కెట్ అనుసంధానం, నాణ్యత, సాంకేతికత ద్వారా ఎంఎస్‌ఎం ఈల పోటీతత్వాన్ని బలోపేతం చేయడం" అనే అంశంపై ఎంఎస్‌ఎంఈ టూల్ రూమ్–సిఐటిడి, హైదరాబాద్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ఎంఎ స్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఆర్‌ఏఎంపి పథకం కింద మచిలీపట్నంలోని విజయ శ్రీ ఫంక్షన్ హాల్లో మంగళవారం ప్రారంభ మైన రెండు రోజుల వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రా మ్‌కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కృష్ణా జిల్లా వన్ డిస్ట్రిక్ట్–వన్ ప్రొడక్ట్ (ODOP) కింద ఎంపికైన ఇమిటేషన్ జ్యువెలరీ, కలంకారి రంగాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, మార్కెట్ అనుసం ధానం, నాణ్యత, బ్రాండింగ్, సాంకేతిక పరిజ్ఞానం, ఎగుమతి అవకాశాలను సద్వినియోగం చేసు కుంటే స్థానిక పారిశ్రామికవేత్తలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బయ్యర్–సెల్లర్ మీట్‌ల ద్వారా పెద్ద సంస్థలతో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలు ఏర్పరచుకొని తమ ఉత్పత్తులకు కొత్త మార్కెట్లను విస్తరించుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. సుధాకర్, కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ ఆశుతోష్ సింగ్, హ్యాండీక్రాఫ్ట్స్ ప్రమోషన్ ఆఫీసర్ రవీంద్ర గౌతమ్, జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కె. నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె. వేణు, ఎన్‌ఎస్‌ఐసి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఈసీఐనెట్ కీలకం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికారులకు అవగాహన సదస్సు






ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఎన్నికల నిర్వహణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం రూపొందించిన ఈసీఐనెట్ (ECINET) ఏకీకృత డిజిటల్ వేదిక కీలక పాత్ర పోషిస్తుందని ఈసీఐ అండర్ సెక్రటరీ రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. కృష్ణా–గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎన్నికల అధికారులకు ఈసీఐనెట్ పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించారు. గతంలో వేర్వేరుగా అందుబాటులో ఉన్న ఎన్నికల యాప్‌లు, పోర్టల్ల సేవలను ఒకే వేదికపైకి తీసుకువచ్చినట్లు రాజేష్ కుమార్ సింగ్ వివరించారు.కృష్ణా–గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు నవంబర్ 1ను అర్హత తేదీగా నిర్ణయించిన నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ నుంచి తుది ఓటర్ల జాబితా ప్రచురణ వరకు అనుసరించాల్సిన ప్రక్రియ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు.ఈసీఐ ఐటీ విభాగం కన్సల్టెంట్ ఎస్.వి. మల్లికార్జున్ ఈసీఐనెట్ పోర్టల్‌లోని వివిధ సేవలు, సాంకేతిక అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా అధికారుల నుంచి పోర్టల్‌లో అవసరమైన మార్పులు, మెరుగుదలలపై సూచనలు స్వీకరించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు వెన్నెల శ్రీను, జి. అనిల్‌కుమార్, ఎ. కుమార్‌తో పాటు ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సుందరీ కరణ పేర ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు..


# కళ కోల్పోయిన ఎన్టీఆర్ సర్కిల్

ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించకుండా సుందరీకరణ పనులు చేయలేరా అని ప్రశ్నిస్తున్న ఎన్టీఆర్ ,తెలుగు దేశం అభిమానులు

మరల విగ్రహం ఏర్పాటుకు ఎంత కాలం పడుతుందో అంటూ ఆవేదన


జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో, రోడ్డు విస్తరణ,సుందరీకరణ పనుల నేపథ్యంలో జగ్గయ్యపేట పాత మున్సిపల్ సెంటర్లో ఆ ప్రాంతానికి వన్నెతెచ్చేలా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించటంపై తెలుగుదేశం నేతలు కార్యకర్తలు, అభిమానుల్లో ఆవేదన వ్యక్తం అవుతోంది. దాదాపు 25 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మున్సిపాలిటీలో అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్న నెట్టెం రఘురాం హయాంలో పాత మున్సిపల్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహం ఏర్పాటు కోసం తెలుగుదేశం పార్టీ అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నా పట్టణ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందనే చెప్పవచ్చు. అప్పటి మున్సిపల్ చైర్మన్ గా ఉన్న హనుమంతు రత్నకుమారి సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం పెడితే ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందంటూ విగ్రహం ఏర్పాటు చేసే దిమ్మెపై కొన్ని గంటల పాటు బైఠాయించి కాంగ్రెస్ కార్యకర్తలు నేతలతో కలిసి నిరసనను తెలియజేశారు. ప్రస్తుత శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, ప్రస్తుత జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను లు అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయం పలువురు గుర్తు చేసుకుంటున్నారు. కొన్ని నెలల పాటు ఎన్టీఆర్ విగ్రహం అదే స్థలంలో రోడ్డుపై పడుకోబెట్టి ఉండటం దానిపై విమర్శలు రావడం కూడా పలువురు గుర్తు చేసుకుంటున్నారు. విగ్రహం ఏర్పాటుకు అప్పుడు మంత్రిగా ఉన్న నెట్టెం రఘురాం విగ్రహం ఏర్పాటుకు ఎంత పట్టుదలగా వ్యూహాత్మకంగా వ్యవహరించవలసి వచ్చిందో పలువురు ఇప్పటికే చెప్తుంటారు. దాదాపు 25 సంవత్సరాలుగా జగ్గయ్యపేట పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్లో చూపరులకు ఆకర్షణీయంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని సుందరీ కరణ పేర తొలగించటాన్ని పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు. సెంటర్లో భారీ వాహనాలు తిరగటం ఇబ్బందికరంగా ఉంటుందని రోడ్డు విస్తరణ చేయాలని ప్రతిపాదన, పాత మున్సిపల్ కార్యాలయం కూడా తీసివేయటంతో సెంటర్ ను సుందరీకరించి ఫౌంటెన్లు వంటి హంగుల మధ్య ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రస్తుత కౌన్సిల్ ప్రతిపాదించి ఎన్టీఆర్ విగ్రహాన్ని కొన్ని రోజుల క్రితం తొలగించారు. సెంటర్కు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆకర్షించేలా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం స్థలంలో ఖాళీ ప్రదేశం కనిపిస్తుండటంతో ఆ ప్రదేశాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ విగ్రహం లేకపోవటాన్ని వేలితి గా భావిస్తు న్నారు. మరికొందరైతే విగ్రహం తొలగించకుం డా సుందరీకరణ పనులు చేయలేరా అని ప్రశ్నిస్తున్నారు. నెహ్రూ సర్కిల్లో ఫౌంటెన్లు పార్కు ఏర్పాటు చేస్తామని ఆ పనులు అస్తోబిస్తు గా చేశారని, మరి ఎన్టీఆర్ సర్కిల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయటానికి ఎన్ని నెలలు పడుతుంది అని ప్రశ్నిస్తున్నారు. త్వరితగతిన అన్ని హంగులతో సుందరి కరంగా సర్కిల్ తీర్చిదిద్ది ఎన్టీఆర్ విగ్రహాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని తెలుగుదేశం కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు కోరుతున్నారు.





## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత



### రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు), వీవీప్యాట్ల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశిం చారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా మంగళవారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. గోదాములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఈవీఎంలు, వీవీప్యాట్లను భద్రపరుస్తున్నామని తెలిపారు. గోదామును నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికలను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నామని చెప్పారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాల ద్వారా 24 గంటల పర్యవేక్షణ కొనసాగిస్తూ ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో డీఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం, టీడీపీ ప్రతినిధి ఏదుపాటి రామయ్య, బీజేపీ ప్రతినిధి పి. సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి వై. ఆంజనేయరెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి మురళీకృష్ణ, జనసేన ప్రతినిధి జడగం శ్రీనివాస రావు, బీఎస్పీ ప్రతినిధి పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధుల విజ్ఞాన యాత్ర

అంబేద్కర్ స్మృతి వనం, కళావేదిక సందర్శన





ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బాలచంద్ర కంబుల్, కార్పొరేటర్లు, అధికారుల బృందం మంగళవారం విజయ వాడలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ కళావేదికను విజ్ఞాన యాత్రలో భాగంగా సందర్శించింది.ఈ సందర్భంగా ప్రతినిధుల బృందం బందర్ రోడ్–ఎంజీ రోడ్ కూడలిలోని 210 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ థియేటర్, మ్యూరల్ ఆర్ట్స్, డిజిటల్ గ్యాలరీలు, సెమినార్ హాల్, గ్రీనరీ, ఫౌంటెన్లు తదితర ఆధునిక సదుపాయాలను పరిశీలించింది. విగ్రహ నిర్మాణంలో ఉపయోగించిన సాంకేతికతపై అధికారులు వివరాలు తెలుసుకున్నారు.అనంతరం అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలు, నిర్మాణ వైశిష్ట్యాన్ని పరిశీలించిన బృందానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్మృతి వనం, కళావేదిక నిర్మాణ విశేషాలు, సాంకేతిక అంశాలు, ప్రజలకు అందిస్తున్న సాంస్కృతిక, విద్యా ప్రయోజనాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విజయవాడ నగరాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని, అంబేద్కర్ స్మృతి వనం, కళావేదిక దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా తీర్చిదిద్దామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, చరిత్ర, కళా వైభవాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు కళావేదికలో ఏర్పాటు చేశామని చెప్పారు.లాతూర్ మేయర్ బాలచంద్ర కంబుల్ మాట్లాడుతూ, విజయవాడలో లభించిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ స్మృతి వనం, కళావేదికను అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో లాతూర్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టే సమయంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ లాతూర్ మేయర్‌కు డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిరూపాన్ని జ్ఞాపికగా అందజేశారు. కార్యక్రమం లో విజయవాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ ఎస్. శ్రీధర్‌తో పాటు ఇరు రాష్ట్రాల అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.






Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

ప్రజాభూమి
జనరల్ 13
బుధవారం 29 జూలై 2026

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు.

## మంత్రి సుభాష్ చేతుల మీదుగా మోటార్ సైకిల్స్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం
రాష్ట్రంలో అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అర్హులైన పది మంది దివ్యాంగ లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రెట్రో ఫిట్టెడ్ మోటార్ సైకిల్స్ ఉచితంగా పంపిణీ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్,ఆయన తండ్రి సత్యం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.
దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్రవ్యాప్తంగా 1,800, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 70, రామచంద్రపురం నియోజవర్గంలో 10 మోటరైజ్డ్ స్కూటీల పంపిణీ చేసామని మంత్రి వెల్లడించారు.సత్యం మాట్లాడుతూ దివ్యాంగుల స్వయం సమర్థత, ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజక వర్గంలో మోటరైజ్డ్ ద్విచక్ర స్కూటీలను పంపిణీ చేసిందన్నారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా విద్య, ఉపాధి, ఉద్యోగం, వ్యాపారం తదితర రంగాల్లో స్వయం సమర్థులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు.కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించే దిశగా చర్యలు చేపట్టడం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపుకు ప్రాధాన్యం ఇవ్వడం, స్వయం ఉపాధి కోసం రుణాల కల్పన, రాష్ట్రవ్యాప్తంగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల ఏవై శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఉండ్రాచలపు రాజు,పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, గంగవరం మండలం టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కడియాల రాఘవన్, కంచుమర్తి బాబురావు, వాసంశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో వికాసం - వైసీపీ హయాంలో విధ్వంసం

-ఎమ్మెల్యే బండారు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.
కొత్తపేట మండలం అవిడి, కండ్రిగ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఏపీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత రెండేళ్లలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందన్నారు. పెట్టుబడులు, రాజధాని నిర్మాణం, పోలవరం పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాజధాని లేకుండా, దెబ్బతిన్న రహదారులు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు. పింఛన్ల పెంపుతో పాటు 'తల్లికి వందనం' కింద ప్రతి విద్యార్థికి రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేశామని, 'అన్నదాత సుఖీభవ' ద్వారా రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో గ్రామాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపికకు 200 మంది హాజరు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.
అమాలాపురంలో జరిగే జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికకు రామచంద్రపురం నియోజకవర్గం నుండి సుమారు 200 మంది క్రీడాకారులు హాజరైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈమేరకు మంగళవారం స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అమరావతి ఛాంపియన్షిప్ లో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గ స్థాయి అండర్ 17 మరియు 23 బాలకలకు 11 క్రీడాంశాల్లో ఎంపికలు రామచంద్రపురం గవర్నమెంట్ హైస్కూల్ క్రీడామైదానంలో జరిగాయని ఎస్ కే పి జి ఎన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తాడి వీర రాఘవ రెడ్డి తెలిపారు. దీంతో రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల నుండి మొత్తం 200 మంది బాలకలు క్రీడాకారుల ఎంపికల్లో పాల్గొన్నారని ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు త్వరలో అమలాపురంలో జరిగే జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొంటారని రామచంద్రపురం నియోజకవర్గ శాప్ ప్రతినిధి ఎ. సత్యనారా యణ తెలియచేసారు.ఉదయం జరిగిన ప్రారంభ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ సి హెచ్. లక్ష్మి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఎ. శ్రీనివాస్, సెక్రటరీ ఎ.వి.వి. సత్యనారాయణ, కోశాధికారి సురేష్ కుమార్ నియోజకవర్గ పరిధిలో వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం పంచాయతీకి సంపద - ముమ్మిడివరప్పాడుకు ప్రాణభయమా?

- వంగిన 11 కేవీ విద్యుత్ స్తంభాలతో గ్రామస్తుల్లో ఆందోళన
- ఫిర్యాదులు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.
గోపాలపురం పంచాయతీ సరిహద్దులోని ముమ్మిడివరప్పాడు గ్రామం మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌కు చెందిన పలు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా వంగిపోయి ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామం మీదుగా వెళ్లే ఈ విద్యుత్ లైన్ కారణంగా వర్షాలు, ఈదురుగాలుల సమయంలో పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాద సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. గోపాలపురం పంచాయతీ పరిధిలోని పరిశ్రమలు, ఇతర ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ, అదే విద్యుత్ లైన్ కింద నివసిస్తున్న ముమ్మిడివరప్పాడు గ్రామ ప్రజల ప్రాణ భద్రతను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "గోపాలపురం పంచాయతీకి సంపద, ముమ్మిడివరప్పాడుకు ప్రాణనష్టమా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తు జాగ్రత్తగా వంగిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఉన్నతాధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మ్మర్ స్టోరేజ్ చెరువులో కలుషిత నీరు మోటార్లతో తొలగించి వినియోగంలోకి తీసుకొస్తాం.

- బ్లీచింగ్ చల్లించి తాజాగా నీటిని నింపే ఏర్పాట్లు.
- మరో మూడు రోజుల్లో కార్మికులకు జీతాలు ఇచ్చే ఏర్పాటు.
- సిపిడబ్ల్యూఎస్ చెరువును పరిశీలించిన డిఇ శ్రీనివాస్.





ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.
గొల్లపాలెం గల సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ కు సంబంధించిన సమ్మర్ స్టోరేజ్ చెరువులో ప్రస్తుతం ఉన్న కలుషిత నీటిని మోటార్ల ద్వారా పూర్తిస్థాయిలో తొలగించి త్వరలో చెరువులో కొత్తగా నీటిని నింపి పూర్వపు స్థితికి తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ డిఇ శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు అయన మంగళవారం గొల్లపాలెంలో సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ ప్రక్రియను పరిశీలించి అనంతరం ఇటివల చెరువులో ఉన్న చేపలు పట్టేసిన సమ్మర్ స్టోరేజ్ చెరువును పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన ఏఈ పద్మరూప, ఇక్కడ పనిచేస్తున్న స్థానిక కార్మికులను కలిసి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అలాగే త్వరలో ఆచెరువును పూర్తిగా నింపి పూర్వపు స్థితికి తెచ్చి ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఎఈ పద్మరూప కు సూచించారు.

**చెరువుని సుభ్రం చేసి తర్వాత వినియోగంలోకి తెస్తాం : డిఈ శ్రీనివాస్ .**

ఇక్కడ ఉన్న సమ్మర్ స్టోరీ చెరువులో ప్రస్తుతం కలుషిత మైన నీటిని పూర్తిస్థాయిలో తొలగించి కొత్తగా నీరు పట్టి త్వరలో వినియోగం తెచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు.అయితే కలుషిత నీరుని ఒకేసారి పూర్తిస్థాయిలో తొలగించడం సాధ్యం కాదని , సాధ్యమైనంత వరకు ఉన్న కలుషిత తొలగించి మరోసారి కాలువ ద్వారా చెరువులోకి నీరు పెట్టి మరోసారి మోటర్ల ద్వారా బయటకు పంపించనున్నట్లు డిఈ తెలిపారు. అలా మరోసారి చేసిన తర్వాత కలుషితనీరు బయటకు వెళ్లిన తర్వాత చెరువులో మొత్తం బ్లీచింగ్ చల్లి తర్వాత పూర్తి స్థాయిలో చెరువును తాజా నీటితో నింపి వినియోగంలోకి తీసుకొస్తా మని డిఈ శ్రీనివాస్ అన్నారు.
అలాగే కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు విషయంలో గత మూడు రోజుల క్రితం ఒక నెలకు ఇవ్వడం జరిగిందని రెండు మూడు రోజుల్లో ఇంకో మూడు నెలలకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈసందర్భంగా డిఇ శ్రీనివాస్ తెలిపారు.

## రైతులు ఆందోళన చెందవద్దు.. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

- పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటి విడుదలకు అధికారులు నిర్ణయం
- 'ప్రత్యేక సాగునీటి సలహా మండలి' సమావేశంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ
కాకినాడ జిల్లాలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఎకరాకు, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రత్యేక సాగునీటి సలహా మండలి' సమావేశంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా, కాకినాడ జిల్లాలో ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో సాగునీటి సరఫరాలో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా ఇరిగేషన్ అధికారులతో నిరంతరం చర్చించడం జరిగిందన్నారు.కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ చొరవతో సాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారంగా ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించినట్లు ఎంపీ వెల్లడించారు. ఈ నిర్ణయంతో పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు చేపడతామని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి నిర్వహణ చర్యలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించామని, దీనికి సంబంధించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమర్పిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది తీవ్ర వర్షపాతం లోటు నమోదైందని, కాకినాడ జిల్లాలో సాగునీటి అవసరాలకు 14 టీఎంసీల నీరు అవసరముండగా ప్రస్తుతం కేవలం 8.2 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని ఎంపీ వివరించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రతి గ్రామంలో అధికారులు, రైతులు, లస్కర్లతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులందరూ పంటల బీమా చేయించుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు ఇస్తున్నారని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఘనంగా తుడాచైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

### భారీ సంఖ్యలో అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం
తుడా చైర్మన్ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం సి రామపురంలో ఆడి రంజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలు భారీ కటౌట్ ఏర్పాటు చేసి డప్పులు వాయిస్తు బాణసంచా పేలుస్తూ భారీ కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు అనంతరం అన్నదానం చేశారు కొట్టే నరసింహారెడ్డి కోల్లంగుంట మునిరామిరెడ్డి తిమ్మాపురం వెంకట కృష్ణారెడ్డ వల్లేటి బాబు రెడ్డి యుగంధర్ రెడ్డి కొట్టే చంద్రశేఖర్ రెడ్డి దుర్గ సముద్రం హరి ప్రసాద్ చెరుకూరి హరిప్రసాద్ వివిధ మండలాల నుంచి చేసిన తెలుగుదేశం కార్యకర్తలు దివాకర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీలకు రావులపాడు విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.
కొత్తపేట నియోజకవర్గ వ్యాప్తంగా షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైస్కూల్ స్థాయి బాడ్మింటన్ పోటీల్లో రావులపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ తెలిపారు. పోటీల్లో బాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో పి. రాము ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో పి. సందీప్, డి. మనోజ్ జంట ప్రథమ స్థానం దక్కించుకుంది. అలాగే చెస్ విభాగంలో పి. నాగవిష్ణు సాయి ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందాడు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు పీవీ గిరి, జ్యోతి బసు, కె.వి. శేఖర్, పీడీ వసుంధర దేవితో పాటు గ్రామ పెద్ద గెడ్డం శ్రీనివాస్ అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.


## ర్యాలి గ్రామంలో వీధి కుక్కల బెడద, బయటకు రావాలంటేనే భయం

చిన్నారులు, మహిళలు, వృద్ధుల్లో ఆందోళన
రాత్రివేళ వాహనదారులను తరుముతున్న కుక్కలు
తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.
అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. గ్రామంలోని పలు వీధుల్లో పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున, రాత్రి వేళల్లో కుక్కలు పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై మొరుగుతూ వెంటపడుతున్నాయని స్థానికులు తెలిపారు. స్కూల్‌కు వెళ్లే చిన్నారులు భయపడుతుండగా, మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు జంకుతున్న పరిస్థితి నెలకొంది. రాత్రివేళ వ్యవసాయ పనులు ముగించుకుని వచ్చే రైతులు, ఉద్యోగులు, వ్యాపారులను కుక్కలు తరుముతుండటంతో ప్రమాదాల భయం పెరుగుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కుక్కల సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి వదిలేశారా? లేక సహజంగానే పెరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కోనసీమ తిరుమలలో అభివృద్ధి పనులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎండోమెంట్స్ టెక్నికల్ అడ్వైజర్ సుబ్బారావు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా చేపడుతున్న వకుళామాత అన్నదాన భవనం, కోనేరు అభివృద్ధి పనులు, మాడ వీధులు, క్యూ లైన్లు, పార్కింగ్ ప్రదేశం, భక్తుల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లు, రథశాల, శ్రీనివాసం భవనం నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుతో పాటు శనివారాల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత, వేగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన తోట రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ, కాపు ఉద్యమ నేత, పార్టీ సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం మరణించిన సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యుడిలా అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసిన విషయాన్ని ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.అలాగే, ముద్రగడ పద్మనాభం లేని లోటును వారి కుటుంబానికి అండగా నిలుస్తూ, గిరిబాబుకు కూడా పెద్దాయన స్థాయిలో గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసినట్లు తోట రామకృష్ణ వెల్లడించారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 29 జూలై 2026

## రామన్నపాలెంలో కుట్టు మిషన్ల పంపిణీ

**-హోప్ మినిస్ట్రీస్ అధినేత గెడ్డం సామ్యూల్ జాషువా**



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో జీలుగుమిల్లి మండలంలోని రామన్నపాలెంలో మరోసారి కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దారా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హోప్ మినిస్ట్రీస్ అధినేత గెడ్డం సామ్యూల్ జాషువా ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు సబ్సిడీ విధానంలో కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా గెడ్డం సామ్యూల్ జాషువా మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించవచ్చని అన్నారు.మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, స్వచ్ఛంద సంస్థలు అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందజేసిన కుట్టు మిషన్లను వినియోగించి స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.రామన్నపాలెంలో ఇప్పటివరకు మొత్తం 115 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, తలారి సతీష్, సిహెచ్. అరుణ్, సిహెచ్. అంజిత్, జనార్ధన్, నరసింహ, మర్రి రాజేష్, శిలబోయిన రాజేష్, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో హుండీ లెక్కింపు

**68 రోజుల ఆదాయం రూ.35.90 లక్షలు.. బంగారం, వెండి, అమెరికా డాలర్లు లభ్యం**

**అన్నప్రసాద హుండీలో రూ.47,752**




**ప్రజా భూమి ప్రతినిధి-చక్రాయపేట**


గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను మంగళవారం లెక్కించారు. 68 రోజుల కాలానికి గాను హుండీల్లో మొత్తం రూ.35,90,878 నగదు లభించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సి. విశ్వనాథ్ తెలిపారు. అన్నప్రసాద వితరణ హుండీలో రూ.47,752 లభించింది. నగదుతో పాటు 5.190 గ్రాముల మిశ్రమ బంగారు ఆభరణాలు, 254 గ్రాముల మిశ్రమ వెండి వస్తువులు, 125 అమెరికా డాలర్లు లభించాయి. ఆలయానికి చెందిన 0.28 సెంట్ల భూమిని కుమ్మరంపల్లెకు చెందిన బి. ధర్మారెడ్డి బహిరంగ వేలంలో రూ.1,500కు దక్కించుకున్నారు.హుండీల లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సి. శివయ్య పర్యవేక్షించగా, ఇడుపులపాయ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎస్. నాగరాజు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు వి. కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు వి. రాజారమేష్ స్వామి, ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు

- వేగం మరింత పెరగాలి...అనుకున్న సమయానికి పనులు పూర్తి కావాలి
- రాజధాని పనులపై కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం మరింత పెరగాలని....అనుకున్న సమయానికి ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు జరగాలని సీఎం అన్నారు. గతంతో పోల్చితే పనుల్లో వేగం కొంత మేర పెరిగినా... ఇంకా వేగం పెంచాలన్నారు. ఒక నిర్మాణ సంస్థగా రాజధాని పనులు చేపట్టడం గొప్ప అవకాశమని...ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. ఆర్థికంగా ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తున్న నేపథ్యంలో... పనుల్లో ఎక్కడా జాప్యం ఉండకూదని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో రాజధాని అమరావతి నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజధానిలో 95 ప్రాజెక్టులకు సంబంధించి రూ.50,999 కోట్ల విలువైన పనులు చేపట్టగా...నెలకు కనీసం 7.92 శాతం పనులు జరగాలని సూచించారు. భూసేకరణ, నిధుల సమీకరణ, అనుమతులు,



డిజైన్లు వంటి అంశాల్లో అన్ని శాఖలు, ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అమరావతి అంటే... కేవలం 29 గ్రామాల సమాహారంగా కాకుండా విజయవాడ, గుంటూరుతో కలిపి చూడాలన్నా రు. అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతా ల్లో మౌలిక వసతుల ప్రాజెక్ట్ పనులు జరగాల న్నారు. రోడ్ల నిర్మాణంతో పాటు పచ్చదనం పెంపుపైనా దృష్టిపెట్టాలని సూచించారు. తాను కూడా స్వయంగా ఇకపై రాజధాని పనులను పరిశీలిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ సాయిప్రసాద్, ఉన్నతాధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్ధులను యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

- రామచంద్రపురం నుండి భారీగా తరలివెళ్లిన వైసిపి శ్రేణులు.
- వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూర్యప్రకాశ్

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రంలోని యువతను, విద్యార్ధులను కూటమి ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, ఆపార్టీ నియోజకవర్గ సమన్వకర్త పిల్లి సూర్యప్రకాశ్ విమర్శించారు. వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, యువత, విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన-విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అమలాపురంలో భారీ నిరసన ర్యాలీ మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీకి రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నేతలు భారీ ఎత్తున







తరలివెళ్లారు. ఈ సందర్భంగా అమలాపురం నల్లవంతెన వద్ద ఉన్న వంటెద్దు వెంకయ్య నాయుడు కాంప్లెక్స్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. డీఎస్సీ పరీక్షలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో జరిగిన అవకతవకలు, నీట్ ప్రశ్నాపత్రాల అక్రమ విడుదల, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నాయకులు తమ గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలైన నిరుద్యోగ భృతి నెలకు రూ.3,000, రాష్ట్రంలోని 20 లక్షల ఉద్యోగాలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మెగా డీఎస్సీ పరీక్షలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో జరిగిన అవకతవకలు, ఫేక్ సర్టిఫికెట్ల కారణంగా మెరిట్ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని పదవి నుంచి తొలగించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కడుపూడి సూర్యనారాయణ , బొమ్మి ఇజ్రాయిల్, సమన్వయకర్తలు, పాముల రాజేశ్వరి, గన్నవరపు శ్రీనివాసరావు, పొన్నాడ సతీష్, పినిపే శ్రీకాంత్, మాజీ ఎంపీ చింతా అనురాధ తదితర నాయకులు కూడా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఖండించి, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువజన-విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తపై హత్యాయత్న ప్రయత్నం.

**ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి రూరల్**

మండలంలోని పెంకులపాడు గ్రామ అంగన్వాడీ కార్యకర్త వాణిపై హత్యాయత్న ప్రయత్నం జరిగిందని సమయానికి ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఇంటిని ధ్వంసం చేశాడని శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు 2013 వ సంవత్సరములో నా కుమార్తె మౌనికను బుచ్చినాయుడు కండ్రిగ మండలం జంబుగోళం గ్రామానికి చెందిన పి. జానకి రామయ్య కుమారుడు పి. కిరణ్ కి ఇచ్చి పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని తెలిపారు. అయితే వీరికి కాపురం సుమారు 11 సంవత్సరాలు సజావుగా సాగిందని వీరికి ఇద్దరు పిల్లలు హేమశ్రీ, కమల్ ఉన్నారని తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాల నుంచి కిరణ్ వేరే



మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ తన కుమార్తె మౌనికతో తరచూ గొడవలు పడడం దాడి చేయడంతో తన కుమార్తెను, మనమరాలను పెంకులపాడు గ్రామంలో తన నివాసం వద్ద ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మనుమడు కమల్ ను తండ్రి ఇంటి వద్దనే ఉంచుకొని చదివిస్తున్నారని తెలిపారు. అయితే కిరణ్ గడిచిన రెండు సంవత్సరంలో ఇప్పటికీ నాలుగు సార్లు ఇంటి మీద దాడి చేసి మమ్మల్ని గాయపరచాడని అన్నారు. నాలుగు రోజుల క్రితం కిరణ్ తండ్రి జానకి రామయ్య మనమరాలు హేమశ్రీ కి ఫోన్ చేసి తల్లికి వందనం డబ్బులు ఇవ్వాలని అడుగగా హేమశ్రీ మేమే వచ్చి కమల్ ఫీజు స్కూల్లో కడతామని చెప్పడంతో తల్లికి వందనం డబ్బులు ఇవ్వకపోతే మీ అంతు చూస్తామని అన్నారని తెలిపారు. తల్లికి వందనం డబ్బులు ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన కిరణ్ మంగళవారం మధ్యాహ్నం వాణి మీద దాడి చేయడానికి వచ్చిన కిరణ్ కు ఇంటి దగ్గర ఎవరూ లేకపోవడంతో ఇంటి కిటికీలకు ఉన్న అద్దాలను పూర్తిగా ధ్వంసం చేయడంతో పాటు, కరెంటు మీటర్, స్విచ్ బాక్స్ లను ధ్వంసం చేసి వెళ్లిపోయాడు. వాణి తిరిగి అంగన్వాడి పాఠశాలలో తమ విధులను ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా ఇంటి కిటికీలు అద్దాలు మొత్తం ధ్వంసం చేసి కనపడటంతో ఎవరు ఈ పని చేశారని చుట్టుపక్కల వారిని విచారించగా మీ అల్లుడు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వచ్చి ఇంటిని ధ్వంసం చేసి వెళ్లిపోయాడని తెలిపారని అన్నారు. ఇతని వలన నాకు నా కుమార్తెకు, నా మనవరాలుకు ప్రాణహాని ఉందని మమ్మల్ని కాపాడాలంటూ శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇబ్రహీం తెలిపారు.

## ఏలేరు ఆయకట్టు కింద ఉన్న 53 వేల ఎకరాలకు

# 1000 క్యూసెక్కుల నీరు విడుదలకు ప్రత్యేక సాగునీటి సలహా సంఘం నిర్ణయం

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా ప్రజా ప్రతి నిధుల సూచనల మేరకు ఏలేరు ఆయకట్టు కింద ఉన్న 53 వేల ఎకరాలకు ఏలేరు జలాశయం నుంచి 1000 క్యూసెక్కుల నీరు విడుదలకు ప్రత్యేక సాగునీటి సలహా సంఘం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్,సాగునీటి సలహా సంఘం చైర్మన్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.జిల్లా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో ప్రత్యేక సాగునీటి సలహా సంఘం సమావేశం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఇరిగేషన్ ఈ ఎన్ సి కె.నరసింహ మూర్తి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ.. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ ఎన్.సునీల్, గోదావరి ప్రాజెక్టు చైర్మన్ వీరబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వర రావు, ఎస్ ఈ శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరై ఖరీఫ్ సాగునీటి విడుదల పై సమీక్షించారు. ప్రధానంగా ప్రత్యామ్నాయ పరిస్థితులు ఎదురైతే, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు సరఫరా చేసే నీరు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు పంపిణీ కొన్ని అంశాలపై అత్యంత క్షుణ్ణంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ....ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల గత నాలుగు నెలలుగా వర్షపాతం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యుల ప్రత్యేక సూచనలు మరియు ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు.ఈ నిర్ణయం ప్రకారం,ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని మొత్తం 53 వేల ఎకరాలకు ముఖ్యంగా పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల చివరి ఆయకట్టు భూములకు ఏలేరు జలశయం నుంచి 1000 క్యూసెక్కుల నీటిని షెడ్యూల్ ప్రకారం విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకోవడంజరిగిందన్నారుగోదావరి ద్వారా పురుషోత్త పట్నం పంపుల నుంచి నీటిని ఆగ్మెంట్ చేస్తున్నప్పటికీ,ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నీటి లభ్యత ను బట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ షెడ్యూల్ ప్రకారం నీటిని కిందస్థాయికి మళ్లించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.శివారు ప్రాంతాలకు సైతంసాగునీరు సక్రమంగా అందేలా త్వరగతిన కాలువ పనులను పూర్తి చేయాలని, షట్టర్లను నియంత్రిస్తూ నీటి




నిర్వహణను శాస్త్రీయ దృక్పథంతో చేపట్టాలని అధికారులనుఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు వీలైనంత వరకు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అపార నష్టాలను నివారించేందుకు ప్రతి రైతు విధిగా పంటల బీమా (ఇన్సూరెన్స్) చేసుకోవాలని స్పష్టం చేశారు.బ్యాంకు ద్వారా రుణాలు పొందిన రైతులకు ఆటోమేటిక్‌గా రూ. 760 ప్రీమియంకట్ అవుతుందని, రుణాలు లేని రైతులు కూడా స్వచ్ఛందంగా ఈ ప్రీమియం చెల్లించి పూర్తి కవరేజ్ పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు. సాగునీరు, వ్యవసాయానికి సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే రైతులు సంప్రదించేందుకు వీలుగా 24/7 అందుబాటు లో ఉండే జిల్లా స్థాయి హెల్ప్‌లైన్ నంబర్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**చివరి ఆయకట్టు వరకు నీరందించడమే ధ్యేయం:కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్**

ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,నిబంధనల ప్రకారం గోదావరిలో 13.5 టి.ఎమ్.సి ల కంటే ఎక్కువ నీటి లభ్యత ఉన్నప్పుడే కృష్ణా డెల్టాకు నీటిని ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కృష్ణా డెల్టాకు నీటి మళ్లింపు,ఏలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుత నీటి నిల్వలు మరియు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే ప్రణాళికలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ప్రస్తుతం గోదావరిలో సుమారు 98,000 క్యూసెక్కుల మిగులు జలాలు కిందికి వెళ్తున్నందున,వాటిని సమర్ధవంతంగా వినియోగించుకుంటూనే ఏలేరు ఆయకట్టు ప్రయోజనాలను కాపాడాలని స్పష్టం చేశారు. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం 14 టి.ఎమ్.సి లు కాగా, ప్రస్తుతం 8.22 టి.ఎమ్.సి ల నీరు మాత్రమే అందుబాటులో ఉందని, ఈ నేపథ్యంలో ఎగువ మరియు దిగువ ప్రాంతాల నీటి అవసరాలను సమన్వయం చేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎలాంటి కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పీబీసీ కాలువ, ఆర్ఆర్‌బీ ట్యాంక్ దిగువన ఉన్న తొండంగి తదితర ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా ఏలేరు, పీబీసీ నీటిని అనుసంధానిస్తూ నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ఏ పరిస్థితిలోనైనా చివరి ఆయకట్టు రైతుకు సాగునీరు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు.సాగు మరియు తాగునీటి అవసరాలకు ఇబ్బంది కలగకుండా అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆయకట్టు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీ హామీ ఇచ్చారు.

ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ఏలేరు జలాశయం ఆయకట్టుకు సంబంధించి పిఠాపురం నియోజక వర్గంలోని రైతులందరికీ ఖరీఫ్ సీజన్ లో ప్రతి ఎకరాకు నీరు అందించేలా కృషి చేయాలన్నారు. రైతుల్లో ఉన్న ఆందోళనను తొలగించేలా అధికారులు సాగునీరు పంపిణీపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళిక ప్రకారం సాగునీరు ప్రక్రియను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. ఏలేరు ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికీ సాగునీరు అందించి రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని, ప్రస్తుత నీటి పరిస్థితులను రైతులకు వివరిస్తూ వారి అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఆయకట్టు పరిధి లోని 53 వేల ఎకరాలకు నీరందించి పంటలను కాపాడుతామని ధీమా వ్యక్తం చేస్తూ రాబోయే 50 రోజుల్లో గోదావరి నుంచి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని లిఫ్ట్ చేసి వినియోగించు కుంటా మన్నారు.ఒకవేళ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రిజర్వాయర్‌లోని 6 టి.ఎమ్.సి ల డెడ్ స్టోరేజ్ నుండి ఎల్.ఎమ్.సి కాల్వకు నీటిని మళ్లించేందుకు అవసరమైన రూ. 3 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. నీటి వృథాను అరికట్టడానికి చర్యలు చేపట్టి,పర్యవేక్షణ కు తాత్కాలిక లష్కర్లను నియమించాలని అధికారులను కోరారు. రైతు ప్రయోజనాలే ఈ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేసారు.నీటిపారుదల శాఖ ఈ ఎన్ సి కె.నరసింహ మూర్తి మాట్లాడుతూ... ఏలేరు ఆయకట్టు పరిధి లోని రైతులకు అందుబాటు లో ఉన్న నీటిని సమర్ధవంతంగా అందించడమే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.వర్షపాతం తగ్గడం, 'సూపర్ ఎల్ నినో' ప్రభావం మరియు గోదావరిలో నీటిమట్టాలు పడిపోవడం వల్ల స్టీల్ ప్లాంట్, తాగునీరు, ఆయకట్టు అవసరాలకు కలిపి 16 టీఎంసీలు కావాలని,ప్రస్తుతం ఏలేరులో 6 టీఎంసీల మేరకే వాడుకోదగిన నిల్వలు ఉన్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో గౌ. ఉప ముఖ్యమంత్రి గారు మరియు నీటిపారుదల శాఖ మంత్రి గారితో జరిగిన ఉన్నత స్థాయి చర్చల అనంతరం 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటలు మరియు తగిన జాగ్రత్తలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.